పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 115 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 27-7-2026 పేజీలు 12 వెల 5/-

## పరీక్షా విధానంలో సంస్కరణలకు..

### హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

**నందన్ నిలేకణి నేతృత్వంలో ఏర్పాటు.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన**

**టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు**

**దెబ్బతిన్న మోదీ ఇమేజ్‌ను బాగు చేసుకునే హైపవర్డ్ యత్నమిది: కాంగ్రెస్**

**న్యూఢిల్లీ, జూలై 26:**
పదేపదే ప్రశ్నపత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వంలో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దేశ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ టాస్క్‌ఫోర్స్ సిఫారసు చేస్తుందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ అనంతరం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని



గుర్తుచేసిన ప్రధాని.. సంస్కరణల ద్వారా పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. "విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. స్టూడెంట్స్ భవిష్యత్తుతో ఆడుకున్నవారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పటికే మేం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. సోమవారం పార్లమెంటులో.. అత్యంత కఠినమైన నిబంధనలతో కొత్త చట్టం తెచ్చేందుకు సిద్ధమవుతున్నాం" అని మోదీ తాజా వీడియో సందేశంలో వివరించారు. ప్రభుత్వం తక్షణ చర్యల గురించి మాత్రమే కాకుండా.. దీర్ఘకాలంలో చేపట్టాల్సిన సంస్థాగత సంస్కరణల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. "మనం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. టెక్నాలజీని గరిష్ఠంగా వినియోగించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరొందిన సాంకేతిక నిపుణుడు నందన్ నిలేకనీ నేతృత్వంలో పరీక్షావిధానంలో సంస్కరణల నిమిత్తం ఒక హై-పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం" అని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల విశ్వసనీయతను మరింత మెరుగుపరచేందుకు.. ఆ టాస్క్‌ఫోర్స్ చేసే సిఫారసులను వీలైనంత త్వరగా అమలుచేస్తామన్నారు. కాగా.. మోదీ ప్రకటించిన హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది.

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌తో కలిపే..

# యువతరం బిల్లు

**చట్టసభలకు పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించే అంశాన్నీ చేర్చండి**

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన**

**ఇప్పుడు 21 ఏళ్ల యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అవుతున్నారు.. కంపెనీలనూ నడిపిస్తున్నారు**

**దేశ భవితనూ నిర్ణయించాలనుకుంటున్నారు**

**చట్టసభలకు పోటీ వయసును 21 ఏళ్లకు తగ్గించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేస్తాం**

**కేవలం నినాదాలతో దేశం అభివృద్ధి చెందదు**

**ప్రతిపక్షాలు, ప్రజల మాటను వినాలి**

**అలా చేయకనే 56 అంగుళాల ఛాతీ**

**యువత ముందు తలవంచాల్సి వచ్చింది**

**జాతీయ మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్**



**హైదరాబాద్, జూలై 26**
దేశంలో అసెంబ్లీలు, లోక్‌సభకు పోటీచేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని.. ప్రస్తుత మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులోనే ఈ అంశాన్నీ చేర్చాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. ఇప్పుడు 21 ఏళ్ల యువత ఐఏఎస్, ఐపీఎ?సలు అవుతున్నారని, పెద్ద కంపెనీలనూ నడుపుతున్నారని గుర్తు చేశారు. వారికి రాజకీయాల్లో ఎందుకు అవకాశం ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు, పునర్విభజన, పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించడం.. ఈ నాలుగు అంశాలనూ ఒకే బిల్లులో చేర్చి పార్లమెంటులో సమగ్ర చర్చ చేపట్టాలని ప్రధాని మోదీని కోరారు. లేదా సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి, ఈ అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని.. నిపుణులు, సంబంధిత వర్గాలతోనూ చర్చించాల ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో జాతీయ మీడియాతో మాట్లాడారు. దేశంలోని యువశక్తి ముందు 56 అంగుళాల ఛాతీ కూడా తలవంచాల్సి వచ్చిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్లచట్టాలను ప్రతిపక్షాలు తప్పుబట్టినా మోదీ వినలేదని.. ఆ చట్టాలను వెనక్కి తీసుకోవడమే కాకుండా రైతులకు క్షమాపణలు కూడా చెప్పాల్సి వస్తుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ చెప్పారని గుర్తు చేశారు. తర్వాత రైతుల పోరాటంతో మోదీ సర్కారు సాగు చట్టాలను వెనక్కి తీసుకుని, రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆ తర్వాతైనా ప్రతిపక్షాలకు మోదీ కొంత గౌరవం ఇస్తారని, పార్లమెంట్‌లో చర్చకు అవకాశం కల్పిస్తారని భావించామని.. కానీ వారి వైఖరి మారలేదని చెప్పారు. అనేక ప్రవేశ, నియామక పరీక్షల నిర్వహణలో కేంద్రం పూర్తిగా విఫలమైందని.. ప్రతిపక్షాల సూచనలు, హెచ్చరికలను పట్టించుకోలేదని మండిపడ్డారు.

# నేటి నుంచి ఇంటింటికీ టీడీపీ

**వైసీపీ విధానాలను ఎండగట్టండి**

**ఆ పార్టీ విధ్వంసకర పద్ధతులను ప్రజలకు వివరించండి**


**నాడు ఓట్లేయాలని ఇంటింటికీ వెళ్లి కోరాం**

**నేడు హామీలను నెరవేరుస్తున్నామని చెబుదాం**

**ప్రజాప్రతినిధులు, పార్టీ యంత్రాంగమంతా పాల్గొనాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి**

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పిలుపు**




**అమరావతి, జూలై 26**
గొడ్డలి పార్టీ విధానాలు, తప్పుడు పద్ధతులను ప్రజల్లో ఎండగట్టాలని టీడీపీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఘోర ఓటమి చెందినా ఇప్పటికీ సమాజంలో చిచ్చు రాజేస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ప్రజలతో నిత్యం మాట్లాడుతూ ఉంటే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయవచ్చన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండడాన్ని బాధ్యతగా తీసుకోవాలని, ఇది అగ్రస్థాయి మొదలుకుని క్షేత్రస్థాయి నేతల వరకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. రెండేళ్ల కూటమి పాలనపై సోమవారం నుంచి 45 రోజుల పాటు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం చేపట్టనున్న సందర్భంగా చంద్రబాబు పార్టీ నాయకులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండేళ్ల పాలనపై చేపట్టాల్సిన ఇంటింటి ప్రచారం, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. 'ఓట్లేయాలని ఎన్నికల సమయంలో ఇంటింటికీ వెళ్లి చెప్పారు. ఇచ్చిన హామీలను వివరించారు. అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి మేమిచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పాలి. ప్రజలు ఏమైనా అనుమానాలు వ్యక్తం చేస్తే వాటిని నివృత్తి చేయాలి. వారికి అర్థమయ్యేలా వివరించాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. గత ఎన్నికల్లో చరిత్రాత్మకమైన విజయాన్ని ప్రజలు అందించారని, ప్రజల ఆశీర్వాదం వల్లే సీట్లలో 94% స్ట్రైక్ రేట్, 57% ఓట్లు సాధించగలిగామని అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పార్టీ యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. 'కూటమి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. కానీ ఏమరుపాటు వద్దు. ప్రజలకు నచ్చని, వారు మెచ్చని పనులు చేయకూడదు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిందే. ఇది ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పాలి. యువత సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల తో పాటు యువతను గొడ్డలి పార్టీ ఏ విధంగా నిర్వీర్యం చేసిందనే అంశాలను వివరించాలి. యువత భవితకు, వాళ్ల ఆలోచనలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని కోరారు.

**ప్రజలతో సన్నిహితంగా ఉండండి**
'వైసీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విధ్వంసం వల్ల 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయింది. టీడీపీ సహా కూటమి పార్టీలు చేసిన పోరాటాలు, ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలతో మంచి మెజార్టీలు సాధించగలిగాం. ప్రజలకు ఉపయోగపడేలా పాలన చేపడుతున్నాం. నిరంతరం ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. బూత్ కన్వీనర్లు సహా వివిధ పార్టీ హోదాల్లో పనిచేసిన వారు బాధ్యతతో పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండాలి. నాకు కావాల్సింది అనుచరులు కాదు పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపగలిగే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. లీడర్ షిప్ క్వాలిటీ పెంచుకోవాలి. డబ్బులు ఉన్నాయని, ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో గొడ్డలి పార్టీ వ్యవహరించింది. కేవలం డబ్బులతోనే ప్రజాభిమానాన్ని పొందలేం. 2024 ఎన్నికలతో పాటు ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలి' అని చంద్రబాబు సూచించారు.

**విజయవంతం చేద్దాం: పల్లా**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ప్రజాచైతన్య యజ్ఞం 45 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులందరం కలిసి విజయవంతం చేద్దామని కోరారు. సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరించాలని సూచించారు. గత ప్రభుత్వ విధ్వంసక పాలనకు, ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రజల సమస్యలు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి పార్టీ,ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకునేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయం, మిత్రపక్షాల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## పదవుల కన్నా దేశమే ముఖ్యం: అమిత్ షా

**న్యూఢిల్లీ, జూలై 26:**



కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేస్తూ ధర్మేంద్ర ప్రధాన్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారు. వ్యక్తిగత పదవుల కన్నా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన చర్యగా దానిని అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో స్పందించిన షా.. "బీజేపీ కార్యకర్తలకు పదవుల కన్నా దేశం, యువత, విద్యార్థులు వారి ప్రయోజనాలే ముఖ్యం. కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే ఈ సిద్ధాంతానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం దేశ యువత భావోద్వేగాలను గౌరవిస్తుందని, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు విద్యావ్యవస్థలో కఠిన సంస్కరణలను తెచ్చేందుకు కట్టుబడి ఉందని షా స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ అందించిన సేవలను షా గుర్తుచేసుకున్నారు. జాతీయ విద్యావిధానం అమలు, పీఎంశ్రీ పాఠశాలల విస్తరణ, డిజిటల్ విద్య ప్రోత్సాహంలో ప్రధాన్ విశేష కృషి చేశారని అమిత్‌షా కొనియాడారు.

# ఇది ఆరంభమే

**విద్యలో పారదర్శకత, ప్రభుత్వ బడుల బలోపేతం లక్ష్యంగా పనిచేస్తాం**

**37 రోజుల ఉద్యమంలో ఒత్తిడికి గురయ్యా**

**ప్రధాన్ రాజీనామాతో ప్రశాంతంగా నిద్రించా**

**నా మద్దతుదారులు, విమర్శకులకూ కృతజ్ఞతలు**

**టైఫాయిడ్ సోకడంతో ఇంటికి తిరిగొచ్చేశాను**

**జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల్ని కలవలేకపోయా: అభిజిత్ దీప్కే**

**ఎన్నికల్లో పాల్గొనం**

**ఉద్యమ విస్తరణపైనే దృష్టి: సౌరవ్ దాస్**



న్యూఢిల్లీ, జూలై 26: ఇది ఆరంభం మాత్రమేనని, చేయాల్సిన ప్రయాణం మిగిలే ఉందని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు, జంతర్‌మంతర్ ఉద్యమ నేత అభిజిత్ దీప్కే వెల్లడించారు. విద్యావ్యవస్థలో పారదర్శకత, స్థోమతతో నిమిత్తం లేకుండా అందరికీ అందుబాటులో చదువు, బలమైన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకిగాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ 37 రోజులపాటు సీజేపీ ఉద్యమించిన విషయం తెలిసిందే. ప్రధాన్ శనివారం రాజీనామా చేయడంతో ఉద్యమ ప్రధాన డిమాండ్ నెరవేరింది. దీంతో, కాక్రోచ్‌ల తదుపరి కార్యాచరణ ఏమిటనే ఆసక్తి అందరిలో నెలకొంది. దీనిపై దీప్కే ఆదివారం స్పందించారు. ఉద్యమం నడిచినన్ని రోజులూ బాగా ఒత్తిడికి గురయ్యానని, సమయం కష్టంగా గడిచేదని 'ఎక్స్'లో తెలిపారు. "రాత్రి (ఆదివారం) నా గదిలో ప్రశాంతంగా నిద్రపోయాను. రేపు ఏమవుతుందో, సాయంత్రం వరకు ఎలా గడుస్తుందోననే ఆందోళన తొలగిపోయింది." అని పేర్కొన్నారు. ఉద్యమకాలంలో తనకు మద్దతుగా దేశం నలమూలల నుంచి వచ్చి.. చివరిదాకా వెంట నిలబడిన మద్దతుదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమాన్ని విమర్శించినవారికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరింత మెరుగ్గా పనిచేసేందుకు వారి విమర్శలు తమకు దోహదపడ్డాయన్నారు.

## క్షిపణుల కొరత ఆగిన దాడులు

**అమెరికా వద్ద తరిగిపోతున్న క్షిపణుల నిల్వలు**

**ప్రభుత్వ సలహాదారుల హెచ్చరికలతో తగ్గిన ట్రంప్**

**ఆదివారం నిలిచిపోయిన అమెరికా, ఇరాన్ దాడులు**

**హోర్ముజ్‌లో సీమైన్ తగిలి పేలిపోయిన ట్యాంకర్!**

**వాషింగ్టన్/దుబాయ్, జూలై 26:**
ఇరాన్‌పై దాడులు మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఊహించనంత భారీగా దాడులు ఉంటాయనీ చెప్పారు. కానీ అందుకు విరుద్ధంగా ఇరాన్‌పై దాడుల తీవ్రత తగ్గుతూ వచ్చింది. ఆదివారం అసలు ఎలాంటి దాడులూ చేయలేదు. అమెరికాకు క్షిపణుల కొరత తలెత్తుతుండటం, దౌత్య చర్యల్లో పురోగతి, యుద్ధం మరింత విస్తరించే ప్రమాదం ఉందని రక్షణశాఖ ఉన్నతాధికారులు, సలహాదారులు హెచ్చరించడమే దీనికి కారణమని అమెరికా మీడియా వెల్లడించింది. అమెరికా ఎంతగా దాడులు చేస్తున్నా ఇరాన్ ఏమాత్రం వెనక్కితగ్గడం లేదు.. పైగా చవకైన డ్రోన్లు, క్షిపణులతో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడుతోంది. వాటిని అడ్డుకోవడానికి అమెరికా పేట్రియాట్, థాడ్ వంటి చాలా ఖరీదైన ఇంటర్‌సెప్టార్ క్షిపణులు వాడుతోంది. ఇది సుదీర్ఘంగా కొనసాగుతుండటంతో అమెరికా వద్ద క్షిపణుల నిల్వలు తగ్గిపోయాయి. దీనితో పశ్చిమాసియాలో అమెరికా స్థావరాలు, మిత్రదేశాల భద్రతపై ప్రభావం పడుతుందని సైన్యం ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు ఇరాన్ దెబ్బకు పశ్చిమాసియాలోని జోర్డాన్, బహ్రెయిన్ తదితర దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాల్లో రక్షణ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. దీనితో రక్షణ వ్యవస్థలను తప్పించుకుని మరీ ఇరాన్ క్షిపణులు అమెరికా స్థావరాల్లో విధ్వంసం సృష్టిస్తున్నాయి. యుద్ధాన్ని మరింత విస్తరించడంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సెంట్రల్ కమాండ్ చీఫ్ డాన్ కెయిన్ ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులకు కాస్త విరామం ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారని.. భారీస్థాయిలో దాడుల కోసం సైన్యం ప్రణాళిక సిద్ధం చేసినా.. ప్రస్తుతానికి పక్కనపెట్టాలని ఆదేశించారని రక్షణ వర్గాలు తెలిపాయి. దౌత్యపరమైన చర్చలకు మార్గం సుగమం చేయాలని పేర్కొన్నారని.. అయితే ఏక్షణమైనా



విరుచుకుపడటానికి సిద్ధంగా ఉండాలని కూడా సూచించారని వెల్లడించాయి.

# వృత్తి విలువలను పెంపొందించాలి

## ఘనంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**నడిగూడెం, జూలై 26(మీడియా టుడే)–:** నడిగూడెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానికంగా ఘనంగా నిర్వహించారు. నడిగూడెం సర్పంచ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దున్న శ్రీనివాస్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రిక విలువలను పెంపొందించేలా పాత్రికేయులు పనిచేయాలని అన్నారు. సమస్యలను వెలికి తీసి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో పత్రికా రంగానికి ఎంతో ప్రాముఖ్యత, విలువ ఉన్నందున అందుకు అనుగుణంగా పనిచేస్తూ పత్రిక విలువలను పెంపొందించాలన్నారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రజాప్రతినిధులకు, నాయకులకు సహకరిస్తూ సమస్యలను ప్రతిబింబించేలా వార్తలు రాయాలన్నారు. వార్తల కోసం పోటీ పడాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు మంచి పనులు చేసినప్పుడు అభినందిస్తూ వార్తలు రాయాలని ఏమైనా తప్పులు దొర్లితే వాటిని కూడా పత్రికల ద్వారా ప్రజలకు తెలియపరచడంలో తప్పు లేదని అన్నారు. పాత్రికేయులు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రధాన భూమిక వహించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పత్రికల ద్వారా అందరికీ తెలియపరచాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పత్రిక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు లింగయ్య, బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుంచం ఉపేందర్, కోశాధికారి షేక్. మహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి ఏనుగుల వంశీ, ప్రచార కార్యదర్శి నెమ్మాది రమేష్, గౌరవ అధ్యక్షులుగా మొలుగూరి గోపి, గౌరవ సలహాదారులుగా కట్టెకోల గోవిందు, ప్రమాణ స్వీకారం చేశారు. పలు పార్టీల నాయకులు ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ గుర్తింపు పొందిన జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు, తెలుగుదేశం అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, భారత రాష్ట్ర సమితి నాయకులు ఎస్.కె. జలీల్, లాల్ బేగ్, బృందావన పురం సర్పంచ్ కంభంపాటి సరితా చైతన్య , ఏపూరి సుధీర్, మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైతు వేదిక ముందు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇకనుంచి సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతామని ప్రెస్ క్లబ్ సభ్యులు హామీ ఇచ్చారు.

# చేయి చేయి కలుపుదాం .. సేవ చేయ కదులుదాం

## గీతా విద్యాలయం పూర్వ విద్యార్థుల సంకల్పం. - మిత్ర ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం.

**జగిత్యాల మీడియా టుడే –జులై 26:** చేయి చేయి కలుపుదాం సేవ చేయ కదులుదాం... ప్రజల కొరకే మనమంతా ప్రతి నిమిషం బ్రతుకుదాం.. అంటూ శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనుబంధ గీత విద్యాలయం పూర్వ విద్యార్థులు "మిత్ర ఫౌండేషన్" పేరుతో సేవా సంస్థకు శ్రీకారం చుట్టారు. జగిత్యాల గీత విద్యాలయంలో విద్యనభ్యసించిన 1994– 95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన 53 మంది పూర్వ విద్యార్థులు వివిధ వృత్తుల్లో స్థిరపడి సమాజం కోసం ఏదైనా సేవ చేయాలి అనే సంకల్పంతో "మిత్ర ఫౌండేషన్" ను స్థాపించి గీతా విద్యాలయం లో తమకు విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నతికి కారణమైన పూర్వ ఆచార్యుల సమక్షంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం స్థానిక గీతా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గీతా విద్యాలయం పూర్వ ప్రధాన ఆచార్యులు న్యాలమడుగు శంకరయ్య చేతులమీదుగా సంస్థ లోగోను, రాంబ్రహ్మం ఆచార్య చేతుల మీదుగా వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గీతా విద్యాలయంలో చదివి వివిధ రంగాలలో స్థిరపడ్డ విద్యార్థులు తాము పాఠశాలలో నేర్చుకున్న సంస్కారంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. తమ ఎదుగుదలకు కారణమైన పాఠశాలను మరువకుండా గీత విద్యాలయంలోని చిన్నారుల కోసం ఆట వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. "ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ఒక్కరు" అనే భావనతో పనిచేస్తూ మిత్ర ఫౌండేషన్ సేవలను మరింత విస్తృత పరచాలని ఆకాంక్షించారు. మిత్ర ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సమాజంలోని నిరుపేదలు, నిరాశ్రయులకు విద్య, వైద్య సహకారంతోపాటు కెరీర్ గైడెన్స్ లో తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ




కార్యక్రమంలో పూర్వ ప్రధానాచార్యులు న్యాలమడుగు శంకరయ్య, రాంబ్రహ్మం, ఎన్నమనేని అశోకరావు, కమలాకర్ రావు, లక్ష్మణరావు, మహిపాల్ రెడ్డి, శివకుమార్, శ్రీనివాసరావు, భగిని నివేదిత ఆవాసం కార్యదర్శి కవోష్ణ, మిత్ర ఫౌండేషన్ సభ్యులు వి. రామకృష్ణారెడ్డి, బి.సుమన్ రావు, గోపాల్ రెడ్డి, పాక శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంకమ్మ తోట -రాంనగర్ ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 26 :** ఆదివారం ఎం.ఆర్ ఆర్యవైశ్య భవన్ , మంకమ్మ తోట నందు మంకమ్మ తోట రామ్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘము 2026.28 సంవత్సరానికి గాను అధ్యక్షులుగా ఎల్లంకి ప్రదీప్ , ప్రధాన కార్యదర్శి గా జిల్లా వేణుగోపాల్ , కోశాధికారి గా నార్ల బాలకిషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది . నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అభ్యుదయ సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలా కృషి చేస్తామని ప్రకటించారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, పట్టణ సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ , రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు తొడుకునూరి కర్ణాకర్ మరియు శివనాథుని శ్రీనివాస్ , వాసవి సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ పాల్గొని కార్యవర్గ సభ్యులందరికీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించి నారు . ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గౌరవాధ్యక్షులు పాత రాధా కిషన్ వ్యవహరించినారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పాత శేఖర్ , గౌరవాధ్యక్షులు జిల్లా అంజయ్య , ఎం.ఆర్ ఆర్యవైశ్య భవన్ అధ్యక్షుడు పాత గంగాధర్ , ప్రధన కార్యదర్శి జిల్లా కృష్ణమూర్తి , కోశాధికారి మల్యాల వెంకటేశం మరియు వాసవి సేవా కేంద్రం కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ , కోశాధికారి ముత్యాల రమేష్ , కార్పొరేటర్ వంగల పవన్ మరియు అభ్యుదయ సంఘం మాజీ కోశాధికారి జిల్లా శ్రీనివాస్ తో పాటు కరీంనగర్ లో ఉన్నటువంటి అభ్యుదయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు , వాసవి క్లబ్ అధ్యక్షులు చిటమల్ల సత్యనారాయణ మరియు ఇతర సభ్యులు , ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే 26** గణపురం విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ తమ కర్తవ్యనిష్ఠ, నిజాయితీ, సేవాభావంతో వినియోగదారుల ప్రశంసలు పొందిన జూనియర్ లైన్‌మన్ బుర్రగడ్డ మధుకర్ గౌడ్, అసిస్టెంట్ లైన్‌మన్ రత్నాకర్ లు బదిలీపై మరో ప్రాంతానికి వెళ్తున్న సందర్భంగా స్థానిక సబ్ స్టేషన్ లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇరువురిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఉద్యోగ బాధ్యతల పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యుత్ అంతరాయాలను త్వరితగతిన పరిష్కరించడం, వర్షం, ఎండ, రాత్రి అనే తేడా లేకుండా గణపురం, చెల్పూర్ ప్రాంతాల ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేయడం వారి సేవలకు నిదర్శనమని కొనియాడారు. సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ప్రజలతో మర్యాదగా వ్యవహరించి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. బదిలీపై వెళ్తున్నచోట ఇదే సేవాస్ఫూర్తితో పనిచేసి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ అధికారులు, సిబ్బంది కలిసి వీరిని శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏ ఈ వెంకటరమణ, రఘుపతి, ఆర్‌కె,



వేణు, విష్ణు, నరేష్, శ్రీనివాస్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



**చిలుకూరు జూలై 26(మీడియా టుడే )** రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి అన్నదాతల పొలాలు పాడిపంటలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ చిలుకూరు మండలం నారాయణపురం, పాలేఅన్నవరం ,సీతారామపురం గ్రామ ముస్లిం సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడంతో రైతులు సాగు పనులు చేపట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వర్షాల కోసం అల్లాను ప్రార్థించారు. పంట పోలాల్లో ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో కలిసి పవిత్ర ఖురాన్ పఠించారు. కరవు పరిస్థితుల నుంచి రైతాంగాన్ని, ప్రజలను కాపాడి సమృద్ధిగా వర్షాలు కురిసేలా అనుగ్రహించాలని అల్లాను వేడుకున్నారు.అలాగే లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం మతపెద్దలు, మస్జిద్ సదర్ షేక్ మౌయిన్ పాషా, షేక్ జానిమియా జిల్లా మాజీ కో ఆప్షన్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నభీ, సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ గంద్ర లింగస్వామి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్,దేశబోయిన సైదులు,తిప్పని వెంకటి,ఆర్ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాషా, హాబిబ్,రఫీ రంజాన్,చిన్న ఖాసిం సాహేబ్,బషీర్,సితారాం పురం మతపెద్ద మైబెల్లి,డన్నే రఫీ, నాగులు,తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి. కళ్యాణ మండపంలో స్వచ్ఛ భారత్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 26 :** ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనకాల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరనలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, చెట్ల కొమ్మలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వారం ఒక గంట అనే నినాదంతో 64 వారాలుగా ప్రతి ఆదివారం ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశామన్నారు. మండపం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు మొత్తం తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ కళ్యాణ మండపం ఇన్చార్జి ధారవత్ లాలయ్య నాయక్, యోగా మాస్టర్ ఎర్ర భూమయ్య, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, గణేష్, రమేష్, బట్టు సుమన్, కుతాడి ఎల్లయ్య, శ్యాంసుందర్, రాహుల్ రాజ్, గోవర్ధన్ రెడ్డి, కృషివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మిత్రునికి తుది వీడ్కోలు

## -కుటుంబానికి అండగా నిలిచిన జర్నలిస్టులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 26 :** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లికి చెందిన జర్నలిస్ట్ మిత్రుడు కనుగుట్ట మోహన్ బాబు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులను టి.యు.డబ్ల్యూ.జె ఐ.జే.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాలాజీతో పాటు నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగమోహన్, సలహాదారులు బారడ్ గణేష్, తమ్మె వినోద్, తొగర్ల రాజేందర్, తిరుపతి తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మోహన్ బాబు భౌతికంగా దూరమైన విషయాన్ని జీర్ణించుకోలేక తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల మధ్య ఉన్న ఆత్మీయత, ఐక్యతకు ఈ పరామర్శ నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# భీమ్‌గల్ లో జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 26 :** నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ను ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ తంగిరాల మాధవీ దేవి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి న్యాయస్థానాన్ని ప్రారంభించారు. మాధవీ దేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు, వ్యాజ్యదారులకు వేగవంతమైన, సులువైన న్యాయసేవలు అందించేందుకు స్థానికంగా కోర్టుల ఏర్పాటు ఎంతో దోహదపడుతుందన్నారు. భీమ్‌గల్ పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై కోర్టు పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, దీనివల్ల సమయంతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్? భరత లక్ష్మి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చందర్, న్యాయవాదులు చైతన్య, సూర సురేష్, బార్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు..

# అగ్నిమాపక శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన

## రెండేళ్లుగా జీతాలు లేక ఇబ్బందులు కంటిన్యూషన్ ఆర్డర్లు ఇవ్వాలని విజ్ఞప్తి




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 26:** మెదక్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న స్లీపర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు గత రెండేళ్లుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కథనం ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ కాకపోవడంతో విధులకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో జీవనోపాధి కోసం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చేసిన పనికి సంబంధించిన వేతనాలు కూడా చెల్లించలేదని వారు ఆరోపించారు. ఈ విషయమై జిల్లా అగ్నిమాపక అధికారి వేణును ప్రశ్నించగా, 2024--2026 కాలానికి సంబంధించి ఆర్థిక శాఖ నుంచి కంటిన్యూషన్ ఆర్డర్లు రాలేదని సమాధానం ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. తమ సమస్యను మెదక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని వారు వాపోయారు. 2024--2026 కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి, కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ చేసి తమకు న్యాయం చేయాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఆషాడ మాస బోనాలు పాల్గొన్న ఆడువాల జ్యోతి




**జగిత్యాల మీడియా టుడే- జూలై 26**

జగిత్యాల పట్టణంలోని నవదుర్గ నగర్ కాలనీవాసులు వారి ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు.. కాలనీలోని మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బోనాల తో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు..సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆంక్షించారు ...స్థానిక నవదుర్గ కాలనీవాసులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 26 :**




ఆర్మూర్ పట్టణంలో మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం హాజరయ్యారు. చైర్ పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేరు సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిందన్నారు. కావున మేరు సంఘం సభ్యులు కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల, మేరు సంఘం అధ్యక్షుడు దికొండ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై లక్ష్మీనారాయణని మర్యాద పూర్వకంగా కలిసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం

**శాంతిభద్రతల విషయంలో పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**



**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లక్ష్మీనారాయణ ని చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు . పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## రాజసింహ అవార్డును అందుకున్న దండబోయిన అనిల్ కుమార్



**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

ఆదర్శ కళా నిలయం వారు ప్రజాసేవ మరియు ఎన్నో రక్తదాన కార్యక్రమాలను, కరోనా సమయంలో చేసినటువంటి సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండబోయిన అనిల్ కుమార్ గారికి రాజసింహ అవార్డుని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదర్శ కళ నిలయం ఫౌండర్ చేరాల ప్రకాష్ మరియు వారి బృందం పాల్గొన్నారు.

## వీర్ జవాన్ దేశ సేవారత్న 2026 జాతీయ అవార్డు అందుకున్న ప్రసాద్ ముదిరాజ్

**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**




కార్గిల్ లో భారత జవానులు వీరమరణం పొందారు వారి సేవకు,అంకితభావానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివాస్ ను జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేశం కోసం త్యాగం చేసిన జవానులకు మదర్ థెరిసా ఫౌండేషన్ వారు "వీర్ జవాన్ దేశ సేవారత్న 2026 జాతీయ అవార్డు" లను ప్రధానం చేయడం జరుగుతుంది.సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ద్వారా పోలీసు ఉద్యోగం చేస్తూనే గ్రామీణ ప్రాంతాల నుండి దేశానికి సైనికులను తయారు చేస్తున్న సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ సంస్థ ఫౌండర్ ఉ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్ కి ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ జాతీయ అవార్డు ఆర్మీ జవానులకు మాత్రమే అందజేస్తారు కానీ తెలంగాణ పోలీసుగా ఉండి కూడా దేశానికి సైనికులను తయారు చేస్తున్నందుకు గాను ఈ అవార్డును ప్రధానం చేశారు అని ప్రసాద్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు,పోలీసు అధికారులు,రాజకీయ నాయకులు ప్రసాద్ ను అభినందించారు.

# కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత్ సురక్ష సమితి నివాళి



**జగిత్యాల మీడియా టుడే- జూలై 26**

కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఈరోజు భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సమితి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ~జా రాజు మాట్లాడుతూ, 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశసార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు పాల్గొని అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు. దేశభక్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ~జా ~జీఖ,వేముల పోచామల్లు,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల దేవరజం, గంద్ర ప్రవీణ్ రావు,ఎండీ ఖుర్షీద్, ఎండీ శేమియుద్దిన, బొందుకూరి శ్రీనివాస్, సత్తి గౌడ్, కొక్కుల ఆంజనేయులు, శిల గంగారాం, గదసు భూమయ్య, తునికి అంజన్న, శ్రీరాములు, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు..

# పెద్ది సుదర్శన్ రెడ్డికి గుండెపోటు ఉప్పల్ రింగ్‌రోడ్డుపై గ్రీన్ కారిడార్

**వరంగల్ నుంచి హైదరాబాద్‌కు అత్యవసర తరలింపు**

**ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్, స్థానిక పోలీసుల సమన్వయం**

**పోలీసుల తక్షణ స్పందనతో సకాలంలో ఆస్పత్రికి చేరిన అంబులెన్స్**



**ఉప్పల్, జూలై 26 (మీడియా టుడే ప్రతినిధి**

:నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర గుండెపోటుకు గురికావడంతో ఆయనను అత్యవసర చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. వరంగల్‌లోని స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించాలని వైద్యులు సూచించినట్లు సమాచారం.రోగి ప్రాణాలను కాపాడేందుకు మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు తక్షణమే స్పందించి ఉప్పల్ రింగ్‌రోడ్డు మార్గంలో గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేశారు. అంబులెన్స్ ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, ఎలాంటి అంతరాయం లేకుండా క్లియర్ రూట్ ఏర్పాటు చేశారు.

**పోలీసుల సమయోచిత స్పందన**

ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయడంతో అంబులెన్స్ అత్యంత వేగంగా హైదరాబాద్‌లోని ఆస్పత్రికి చేరుకోగలిగింది. అత్యవసర పరిస్థితుల్లో గ్రీన్ కారిడార్ ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. సకాలంలో వైద్యం అందేలా చర్యలు చేపట్టిన ట్రాఫిక్, స్థానిక పోలీసుల సేవలను పలువురు అభినందించారు.

**అంబులెన్స్‌లకు దారి ఇవ్వండి**

ఈ సందర్భంగా మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రోడ్డుపై అంబులెన్స్ సైరన్ వినిపించిన వెంటనే వాహనదారులు మానవత్వంతో స్పందించి మార్గం కల్పించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి సెకను విలువైనదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అంబులెన్స్‌లకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రాణాలను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# 'మన్ కీ బాత్'తో సేవాస్ఫూర్తి, జాతీయ చైతన్యం పెంపొందుతుంది

**ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ - రామంతాపూర్‌లో 136వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్ వీక్షణ కార్యక్రమం**

**వికసిత భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు**



**ఉప్పల్, జూలై 26 (మీడియా టుడే ప్రతినిధి ప్రతినిధి):**

రామంతాపూర్ ఇంద్రానగర్‌లోని వీఎంహెచ్ స్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వీక్షించారు. బీజేపీ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ శీలం సోమశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ నెం. 282 పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, 'మన్ కీ బాత్' కార్యక్రమం దేశ ప్రజల్లో సేవాభావం, జాతీయ చైతన్యం, సామాజిక బాధ్యతను పెంపొందించే వేదికగా నిలుస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల ప్రజలతో నేరుగా మమేకమై వారి విజయగాథలు, స్ఫూర్తిదాయక అనుభవాలు, దేశాభివృద్ధికి దోహదపడే అంశాలను పంచుకోవడం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. వికసిత భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, కృష్ణమూర్తి, సంజయ్ పటేల్, రవీంద్ర రెడ్డి, పలుగుల అంజయ్య పటేల్, వెంకన్న గౌడ్, ఉపేందర్ యాదవ్, శైలేందర్, ప్రభులింగం, కొండా సతీష్ గుప్తా, తమ్మలి రవి, వెంపటి రాంరాజ్, రామబ్రహ్మం, మురళి, మహిళా నాయకురాలు కీర్తితో పాటు శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రూ. 9.60 కోట్ల రోడ్ల పనుల్లో నాణ్యత లోపాలపై భగాయత్ కాలనీ వాసుల ఆందోళన

**- లోకాయుక్త జోక్యంతో ప్రారంభమైన అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యమని ఆరోపణలు**

**- కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**

**ఉప్పల్, జూలై 26 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఔట్‌లో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న కనీస మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కోసం నివాసితులు చేసిన పోరాటం ఫలితంగా ప్రారంభమైన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదంటూ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అసోసియేషన్ లోకాయుక్తను ఆశ్రయించినట్లు తెలిపింది. అనంతరం లోకాయుక్త అధికారులు లేఔట్‌ను సందర్శించి సమస్యలను పరిశీలించడంతో ప్రభుత్వం అభివృద్ధి, పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొంది.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దాదాపు 10 కిలోమీటర్ల బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణానికి రూ. 9.60 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, సంబంధిత ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని కాలనీవాసులు ఆరోపించారు.రోడ్డు నిర్మాణానికి ముందు ఉపరితలాన్ని పూర్తిగా శుభ్రం చేయకుండా, పాత రాళ్లు, కంకర, వ్యర్థాలను తొలగించకుండానే బ్లాక్‌టాప్ వేస్తున్నారని, అవసరమైన సాంకేతిక ప్రమాణాలను కూడా పాటించడం లేదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో పనులు చేపట్టడం వల్ల సరైన పర్యవేక్షణ లేకుండా నిర్మాణం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.లోకాయుక్త జోక్యంతో సాధించుకున్న అభివృద్ధి పనులు కూడా నిర్లక్ష్యంగా అమలు కావడం బాధాకరమని భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. ప్రజాధనం వృథా కాకుండా సంబంధిత అధికారులు వెంటనే పనులను తనిఖీ చేసి నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని, లోపభూయిష్టంగా చేపట్టిన పనులను నిబంధనలకు



అనుగుణంగా పునర్నిర్మించాలని కోరింది. అలాగే బాధ్యులైన కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఉప్పల్ భగాయత్ కాలనీ అభివృద్ధి కోసం ప్రజలు చేసిన పోరాటం వృథా కాకుండా, ప్రతి రూపాయి ప్రజాధనం నాణ్యమైన అభివృద్ధి పనులకే వినియోగించబడేలా అధికారులు తక్షణమే స్పందించాలని భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది.

# బుద్ధుని జీవితం బోధనలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో భైంసా బుద్ధ విహార్ టీం కృషి

**- బుద్ధుని బోధనలు సమాజానికి మార్గదర్శకం - బుద్ధ వందనతో మారుమోగిన బుద్ధ విహార్.**

**- బుద్ధ మూర్తికి ప్రత్యేక బుద్ధ వందనలు చేసిన బంతే బౌద్ధి దమ్ము.**






**భైంసా జూలై 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నర్సింహ నగర్‌లో ఉన్న బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో బుద్ధ వందన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాంటెక్ గ్రామంతో పాటు భైంసా పట్టణం, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బౌద్ధ అనుచరులు, ప్రజలు హాజరై బుద్ధునికి ప్రత్యేక బుద్ధ వందనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బంతే బౌద్ధి దమ్ము బుద్ధుని విగ్రహంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాతా రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం బుద్ధ వందన నిర్వహించి, బుద్ధుని బోధనలు, అహింస, కరుణ, సమానత్వం, శాంతి మార్గం గురించి విస్తృతంగా ప్రవచనాలు అందించారు.బుద్ధుని చూపిన అష్టాంగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, మానవత్వం, ప్రేమ, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడం వెనుక ఉన్న ఆశయాలను కూడా వివరించి, సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు బుద్ధుని సిద్ధాంతాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు బుద్ధ వందనలో పాల్గొని శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలు సమాజంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా సాగి ప్రజలకు (ఉపాస ఉపాసకులకు) ఆకట్టుకుంది.అనంతరం రాంటెక్ గ్రామానికి చెందిన దుమ్మే ప్రకాష్ తన స్వంత ఖర్చులతో కార్యక్రమానికి హాజరైన ప్రజలు (ఉపాస ఉపాసకులకు)అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు (ఉపాస ఉపాసకులకు)అన్నదానంలో పాల్గొని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ సభ్యులు, బౌద్ధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు,పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బుద్ధుని సందేశాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 26 :**

కరీంనగర్‌లోని వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం కట్టారాంపూర్, గౌతమీనగర్, అయోధ్యనగర్, బాబానగర్ మరియు వాసుదేవ కాలనీ ప్రాంతాల ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను పొందారు. వారిలో 35 మందికి ఈసీజీ (జుజ+) పరీక్షలు, అలాగే ప్రతి ఒక్కరికీ రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు నిర్వహించబడినాయి. పరీక్షల అనంతరం ముగ్గురు రోగుల్లో గుండె సంబంధిత సమస్యలు (ఝుతీంఖుఝ్రాతీశీఎశ్రీవఎం) గుర్తించగా, 19 మందికి కొత్తగా మధుమేహం (ణఖుఎవ్వం) మరియు 23 మందికి అధిక రక్తపోటు (ంఎజూవతీవఅంఖశీఅ) ఉన్నట్లు నిర్ధారించబడింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి లబ్ధిదారునికి ఒక జూట్ బ్యాగ్, ఒక కిచెన్ కిట్ మరియు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయబడినాయి. ఈ శిబిరంలో వాసుదేవ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ బి.ఎస్. రాజు, డాక్టర్ ఉదయ్, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతమ్, డాక్టర్ ఆర్.పీ. ప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా-137గా ప్రతినిధులు జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజినీర్ కోలా అన్నారెడ్డి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ కుమార్ శర్మ పాల్గొన్నారు. ఈ శిబిరం నిర్వహణలో స్థానిక సామాజిక సేవకుడు, మాజీ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి పండుగ నాగరాజు విశేష కృషి చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ప్రారంభించగా, స్థానిక కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవల చిన్న వయస్సులోనే మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి జీవనశైలి వ్యాధులు అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. వీటి నివారణకు సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి లబ్ధిదారునికి ఒక నెలపాటు ఉచిత ఓపీ (ంౖా) సేవలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిర్వహించే ప్రతి వైద్య శిబిరంలో ఈసీజీ పరీక్షలను కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. "సర్వేజనాః సుఖినో భవంతు" అనే లక్ష్యంతో వాసుదేవ హాస్పిటల్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు.

### తాజ్ పూర్ సామాజిక వేత్త, ఆర్ఎస్కే ఫౌండేషన్ చైర్మన్

# డా, ర్యాకల శ్రీనివాస్‌కి మరొక అరుదైన గుర్తింపు

**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

ఆదర్శ కళా నిలయం - హైదరాబాద్ వారు ప్రతి యేటా ఇచ్చే 'రాజసింహ అవార్డు' - 2026 సంవత్సరానికి గాను ఇచ్చే "ఆదర్శ స్వర్ణ నంది అవార్డు" కు ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా వివిధ విభాగాలకు సంబంధించి వారికి 10 అవార్డు లు బహుకరించడం జరిగింది. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో యాదగిరిగుట్టలో అవార్డుల ప్రదానం. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని పురస్క రించుకొని యాదగిరిగుట్ట స్థానిక కెఎం గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు గౌరవ అతిథులుగా పాల్గొన్నటువంటి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ "బీర్ల ఐలయ్య" చేతుల మీదుగా ఈ అవార్డులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఐలయ్య మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేస్తున్నటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శనీయమని, సమాజం పట్ల వారి సేవా దృక్పథం అభినందనీయమని, ఇలాంటి అవార్డులు వారికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయని సాధారణ కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి ఎదగడం అనేది చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డులు స్వీకరించిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డులు మునుముందు భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి బలాన్ని చేకూర్చుతాయని, ఇచ్చినటువంటి ఆదర్శ కళానిలయం హైదరాబాదు వారికి, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి, నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు నృత్య సంగీత కార్యక్రమాలు అతిథులను



అలరించాయి. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, స్థానిక కౌన్సిలర్లు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు నిలబడి అభివృద్ధికి చిరునామాగా నిలిచిన ప్రజానాయకుడు బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, జూలై26 /ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం మరియు గ్రామం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మండల కేంద్రంలోని శివాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తున్న తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరోసారి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇప్పటికే మెయిన్ రోడ్ నుండి హైస్కూల్ వరకు డబుల్ రోడ్డుని పూర్తి చేసి, ఇప్పుడు హైస్కూల్ నుండి శివాలయం వరకు కూడా అభివృద్ధి పనులను పూర్తి చేయించడం ఆయన ఇచ్చిన మాటకు కట్టుబాటు, ప్రజల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనం. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, అభివృద్ధినే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆత్మకూరు మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనే నమ్మకం గ్రామ ప్రజల్లో మరింత బలపడుతోంది. మాట నిలబెట్టుకునే నాయకుడు. ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడు. అభివృద్ధికి మారుపేరు బీర్ల ఐలయ్య. ఆయనకు మరిన్ని విజయాలు చేకూరాలని, తెలంగాణ రాష్ట్రానికి మరియు ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కోరే మహేష్ కురుమ తెలిపారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### విద్యార్థి, యువజన ఉద్యమ విజయానికి నిదర్శనం

### ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై పోరాడుదాం -డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఐక్యంగా సాగించిన ఉద్యమ విజయానికి నిదర్శనమని, పోరాట స్ఫూర్తితో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమిద్దామని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం భువనగిరిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకనంలో జరిగిన వైఫల్యాలు, సీయూఈటీ పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ చేసిన తప్పిదాలు, విద్య కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధంతో అణచివేయాలని ప్రయత్నించిందని విమర్శించారు. ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ సందర్భంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు, పెల్లెట్ దాడులు వంటి దమనకాండకు పాల్పడిందన్నారు. ఈ నిర్బంధాలను ఏమాత్రం లెక్కచేయకుండా ధైర్యంగా ఎదుర్కొని, తమ రక్తాన్ని చిందించి ఉద్యమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, యువతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోనే పోరాటం ముగియలేదని, దేశ విద్యా వ్యవస్థను కాపాడేందుకు విద్య కేంద్రీకరణ విధానాలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు, ఎన్‌టీఏను రద్దు చేసే వరకు, జాతీయ విద్యా విధానం (నెప్-2020)ను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని పిలుపునిచ్చారు. అదేవిధంగా 2014లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తవుతున్నా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వలేని పాలకులు యువతకు సమాధానం చెప్పాల్సింది పోయి, "పకోడీలు, బజ్జీలు వేయడం కూడా ఉద్యోగమే" అని వ్యాఖ్యానించడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ నాయకులు కూడా ఇదే ధోరణిని కొనసాగించడం దేశ యువత ఆకాంక్షలను అవమానించడమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాల కల్పనకై చర్యలు తీసుకోవలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలను ఎందుకు చేపట్టడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం




ప్రకటించనున్న 7 వేల పోలీసు పోస్టులు సరిపోవని, కనీసం 20 వేల పోస్టులతో పోలీసు నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, జూనియర్ లెక్చరర్ (జెఎల్), డిగ్రీ లెక్చరర్ (డిఎల్), డీఎస్సీతో పాటు అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేసి, దానికి అనుగుణంగా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుక్రిష్ణ, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, ఎండీ. సలీంసర్కార్, బండారు శ్రావణ్, జిల్లా కమిటీ సభ్యులు సుందర్, నత్తి నరేష్ లు పాల్గొన్నారు.

# శాఖంబరి రూపంలో కొండపోచమ్మ.. భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**జగదేవ్ పూర్ :జులై 26 (మీడియా టుడే)**

జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ కొండపోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం శాఖంబరి దేవి అలంకరణ వైభవంగా నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా ప్రసిద్ధి చెందిన అమ్మవారిని పూలు, పండ్లు, వివిధ రకాల కూరగాయలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, ప్రత్యేక దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రజల సుభిక్షం, లోకకల్యాణం కోసం వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ, వరుణ పూర్వక చండి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ రవికుమార్ తెలిపారు. ప్రత్యేక అలంకరణను దర్శించుకున్న భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల విశేష భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రమేష్, సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ఆలయ సిబ్బంది కనుకయ్య, మహేందర్ రెడ్డి, అనిల్, అర్చకులుతిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్లకొండ దీక్షిత భౌతికకాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్ కుమార్తె, డాక్టర్ వడ్లకొండ దీక్షిత అకాల మరణం చెందడం పట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రగాఢ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వడ్లకొండ దీక్షిత భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుఃఖసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, దివంగత డాక్టర్ వడ్లకొండ దీక్షిత ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రార్థించారు.

## భారత బాణాసంచా పరిశ్రమ శతాబ్ది ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

భారత బాణాసంచా పరిశ్రమ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన భారత బాణాసంచా పరిశ్రమ శతాబ్ది ఉత్సవం హైదరాబాద్ నగరంలోని పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ వద్ద ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, దేశ ఆర్థికాభివృద్ధిలో భారత బాణాసంచా పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. లక్షలాది కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తూ, స్వదేశీ పరిశ్రమగా వందేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహిత బాణాసంచా తయారీకి పరిశ్రమ మరింత కృషి చేయాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రముఖులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన బాణాసంచా తయారీదారులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశ్రమ వందేళ్ల విజయగాథను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైర్‌వర్క్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బాణాసంచా పరిశ్రమకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సామూహిక బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 26:**

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలో కుమ్మరి కులస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక బోనాల మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 26:**



భువనగిరి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని కోర్టు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు మరియు ఆర్బీ నగర్ వద్ద చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన నడక మార్గాలు అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భువనగిరి పాత బస్టాండ్ మార్కెట్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

## బీఎల్‌ఏలకు డీసీసీ ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పిలుపు



**అశ్వారావుపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధు (మీడియా టుడే )**

అన్నపురెడ్డిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీూూ) సమావేశం ఆదివారం ఉత్సాహభరితంగా జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్సా వెంకట్ నివాసంలో నిర్వహించిన ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జి, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం అత్యంత కీలకమైనదని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా బీఎల్‌ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి బీఎల్‌ఏ తనకు కేటాయించిన బూత్ పరిధిలోని బీఎల్‌వోలతో (BLO) నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ఆగస్టు 3వ తేదీలోపు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయించడం, లోపాలను వెంటనే సరిదిద్దించడం, కొత్తగా అర్హత పొందిన వారి వివరాలను నమోదు చేయించడం వంటి అంశాల్లో చొరవ చూపాలని సూచించారు.పనుల పురోగతిపై ప్రతిరోజూ సమీక్ష ఉండేలా ప్రతి బీఎల్‌ఏ విధిగా డైలీ రిపోర్ట్‌ను వాట్సాప్ ద్వారా పంపించాలని ఆదేశించారు. మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జి, నియోజకవర్గ కోఆర్డినేటర్, మండల కోఆర్డినేటర్, సూపర్‌వైజర్లకు ప్రతిరోజూ చేసిన పనుల వివరాలు, ఎదురైన సమస్యలు, నమోదు చేసిన ఓటర్ల సంఖ్య, పెండింగ్ అంశాలు తదితర వివరాలతో కూడిన నివేదికను తప్పనిసరిగా అందించాలని తెలిపారు.పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని కోలా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో బలమైన వ్యవస్థ అవసరమని, అందుకు బీఎల్‌ఏలు పార్టీకి వెన్నెముకలాంటివారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో శ్రమిస్తున్న ప్రతి బీఎల్‌ఏకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, మీ కష్టమే మన అధికారానికి పునాది. మీరు ఎంత కష్టపడి పనిచేస్తే పార్టీ అంత బలోపేతం అవుతుంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది అని పేర్కొన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC), జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) నాయకత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్రతి రోజు పనులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ డైలీ రిపోర్టులను పంపించాలని కోరారు. సమన్వయంతో పనిచేస్తే అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్సా వెంకట్ మాట్లాడుతూ, పార్టీ ఆదేశాలను ప్రతి కార్యకర్త బాధ్యతగా అమలు చేయాలని, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి బీఎల్‌ఏ కీలక పాత్ర పోషించాలని అన్నారు. పార్టీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, సూపర్‌వైజర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీూూలు) పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు, డైలీ రిపోర్టింగ్ విధానం, బూత్ వారీ సమన్వయం, ఓటర్ల నమోదు ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఆదేశించారు.

# ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి నృత్య నీరాజనం

## రాజసింహ అవార్డ్స్--2026 ప్రధానోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**మీడియా టుడే,జూలై26/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి నృత్య నీరాజనం -- రాజసింహ అవార్డ్స్--2026 ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ ఛైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి అంకితంగా సాంప్రదాయ, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు నృత్య విద్యను బోధిస్తూ కళా సంస్కృతిని పరిరక్షించడంలో విశేష కృషి చేస్తున్న నృత్య గురువులను బీర్ల అయిలయ్య ఘనంగా సన్మానించి రాజసింహ అవార్డులు--2026 ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కళాకారులు, నృత్య గురువుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కళలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, యువత కళల పట్ల ఆసక్తి పెంపొందించుకుని వాటిని మరింత అభివృద్ధి చేయాలని



ఆకాంక్షించారు.

# ప్రకృతి ఒడిలో పద్మశాలీల 'వన' మహోత్సవం

## వాన దేవుడి కరుణ కోసం అడవి తల్లికి ప్రత్యేక పూజలు



**ఏటూరునాగారం జులై26(మీడియా టుడే)**

యాంత్రిక జీవన గమనంలో పడిపోయిన మనుషులను మళ్లీ ప్రకృతి వైపు నడిపించే అద్భుత వేదిక వనభోజనాలు. కేవలం విందు వినోదాల కోసమే కాకుండా, లోక కళ్యాణం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పద్మశాలి కులస్థులు ఒక గొప్ప సంకల్పాన్ని చేపట్టారు. సకాలంలో వర్షాలు కురిసి, భూమాత పచ్చగా పండాలని కాంక్షిస్తూ మండలంలోని జీడివాగు దట్టమైన అటవీ ప్రాంతంలో ఆదివారం పద్మశాలి కులబాంధవులు వనభోజన మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అడవి తల్లి చెంత.. ఆయురారోగ్యాల చెంత:ప్రకృతిని దైవంగా భావించి పూజించడం మన సంస్కృతి. అందులో భాగంగానే జీడివాగు అడవిలోని ఒక మహా వృక్షాన్ని ప్రకృతి దేవతగా కొలుస్తూ పద్మశాలి కుల పెద్దలు, మహిళలు, యువత కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరచాలనం జోడించి, నిండైన భక్తితో వాన దేవుడు కరుణించాలని, కరువు కాటకాలు దరిచేరకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి, కోళ్లను అమ్మవారికి బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు.బంధాలను పెంచిన వన విందు:పూజా కార్యక్రమాల అనంతరం ప్రకృతి ఒడిలో, పచ్చని చెట్ల నీడన అందరూ కలిసికట్టుగా వంటలు చేసుకున్నారు. కుల బేధాలు, అంతరాలు మరచి పద్మశాలి కులస్థులంతా ఒకే చోట కూర్చుని ఆత్మీయంగా విందు భోజనాలు ఆరగించారు. ఈ వనభోజనం కేవలం కడుపు నింపే విందుగా కాకుండా, విడిపోతున్న బంధాలను ముడివేసే ఐక్యతా వేదికగా నిలిచింది. రోజంతా అడవిలో ప్రకృతితో మమేకమవుతూ, పండుగ వాతావరణంలో ఈ వేడుకను ఘనంగా ముగించారు ఈ కార్యక్రమంలో పోగుల లక్ష్మీనారాయణ అలవాల శ్రీనివాస్ శ్రీరాముల ఆనందం, బలబద్ర రవి, నాగశివుడు, నాగరాజు పాల్గొన్నారు

# నిరంకుశ కేంద్ర పాలనకు రోజులు దగ్గరపడ్డాయి: KLR

## జెన్-జీ ఉద్యమానికి రాహుల్ గాంధీ అండ -- యువతకు భరోసాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ నిరంకుశ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) విమర్శించారు. తుక్కుగూడలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో జరిగిన నిరసనలు, ప్రధాని నివాసం ముట్టడి కార్యక్రమాల ప్రభావంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గతంలో రైతుల ఉద్యమం ముందు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లే, ఇప్పుడు యువత చేపట్టిన +వఅ_ ఉద్యమం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని స్పందించేలా చేసిందని అన్నారు.

**నీట్ పేపర్ లీక్‌పై పోరాటానికి అభినందనలు**

నీట్ పేపర్ లీక్ అంశంపై యువతను ఏకం చేసి ఉద్యమించిన లిజప్ (కాక్రోచ్ జనతా పార్టీ)లికి లక్ష్మారెడ్డి అభినందనలు తెలిపారు. దేశంలో అత్యధిక శాతం ఉన్న యువత ఆకాంక్షలను ప్రధాని మోదీ గుర్తించి పరీక్షల నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలని కోరారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన ఖండిస్తూ, నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసే అవకాశం స్వాగతించాలిజెన్–జీ ఉద్యమం ద్వారా సామాజిక సమస్యలపై చైతన్యం పెంచుతున్న యువతకు రాజకీయాల్లోనూ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఖూ= పేర్కొన్నారు. 21 ఏళ్ల వయస్సులోనే ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసేలా అసెంబ్లీలో తీర్మానం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం యువత భవిష్యత్తుకు దోహదపడుతుందని అన్నారు.విద్య, ఉద్యోగాలకే కాకుండా రాజకీయాల్లోనూ యువత రాణించేలా ప్రోత్సహించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.



దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, కుల అసమానతల్లో మార్పు కోరుకుంటున్న యువతకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన తెలిపారు.చివరగా, ఢిల్లీలో సాధించిన ఈ విజయం భావి భారత యువత విజయానికి నాంది అని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 26 న్యూస్,

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన నిన్న రాత్రి నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ ర్యాలీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీంభారత్, రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి తీగల అనిత రెడ్డి, బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు బంగారి అశోక్, మీర్‌పేట్ అధ్యక్షుడు చల్లా బాల్‌రెడ్డి, జిల్లెలగూడ అధ్యక్షుడు సిద్ధల శ్రీశైలం, ప్రశాంతి హిల్స్ అధ్యక్షుడు ఈ. సురేందర్ రెడ్డి, నాదర్‌గుల్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ అధ్యక్షుడు ఎన్. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఆపత్కాలంలో అండగా నిలిచిన స్నేహితులు



**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామానికి చెందిన జినుకల మల్లేష్ ఇటీవలే అనారోగ్య కారణాలతో అకాలమరణం పొందినారు.మల్లేష్ కుటుంబానికి కూరెళ్ల స్కూల్ 2002 బ్యాచ్ విద్యార్థులు అండగా నిలిచారు. మల్లేష్ ఇద్దరు పిల్లల పేరు మీద 43వేల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి చెక్ ను కుటుంబసభ్యులకు అందచేశారు. మల్లేష్ కుటుంబానికి భవిష్యత్ లోను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ మిత్రులు జర్నలిస్ట్ పాండరి, లింగస్వామి, సతీష్ లు పాల్గొన్నారు.

# బాలాపూర్ మండలంలో SIR ప్రక్రియను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్**

: బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బాలాపూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ా×= ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబర్బన్ ప్రాంతాల్లో సుమారు 60 శాతం ఫారాలు బీఎల్‌ఓలకు తిరిగి అందినట్లు తెలిపారు.ా×= ప్రక్రియ మరింత వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి కావాలంటే గ్రేటర్ మున్సిపల్ బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి భారత పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, అక్రమంగా నమోదైన ఓట్లను తొలగించి, అర్హులైన భారతీయుల ఓట్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దొడ్డి శ్రీశైలం, జోరల ప్రభాకర్, పి. సుధాకర్, ఎం. ప్రభాకర్ రెడ్డి, రామిడి శేఖర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, సంబే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి శ్రీరాములు అందెల ఘన స్వాగతం

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్,**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు ు గనుల శాఖ మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి గారికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ శ్రీ అందెల శ్రీరాములు గారు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి గొంగడి కప్పి, గొర్రెపిల్లను బహూకరించి సాదరంగా ఆహ్వానించారు.కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంతో మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని, ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# డా. బి అర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న బొట్ల రాజేశ్వర్



**మీడియా టుడే,జులై 26/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సర మునకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 19 ఇండియా కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ లో భాగంగా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు గ్రామానికి చెందిన తనకు అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీగా ఉన్న బొట్ల రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో ఉన్న సాహిత్యాన్ని, వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు తీసుకుపోతున్నందుకు గాను ఈ అవార్డుకు తనను రావడం చాలా సంతోషం ఉందని తెలిపారు. తమతో పని చేస్తున్న తోటి ఉద్యోగి బొట్ల రాజశేఖర్ కు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడంపట్ల యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగస్తులు సామాజిక కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు అధికారులు అనధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో శ్రీ జలవారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న శ్రీ శ్రీ ప్రత్యంగిరా వారాహి దేవి ఆలయంలో నిర్వహించిన శ్రీ శ్రీ జలవారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పారిజాత నర్సింహారెడ్డి గారు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంగారి అశోక్, వెంకటేష్ గౌడ్, అమృత నాయుడు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని నూట ఒక్క బిందెల నీటితో బొడ్రాయి వనదేవతకు జలాభిషేకం చేస్తున్న మహిళలు



**చిలుకూరు :-జులై 26(మీడియా టుడే )**
చిలుకూరు మండలంలోని రామపురం గ్రామంలో మహిళలు మరియు గ్రామ పెద్దలు కలిసి శ్రీరాముల వారి గుడి దగ్గర ఉన్నటువంటి బొడ్రాయి మరియు వనదేవతకు నూట ఒక్క బిందెలతో జలాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా వర్షాలు కురవాలని డ్యాముల నిండి పాడిపంటలకు నీరు అందాలని రైతులు మంచి పంటలు పండించి ఎటువంటి నష్టం సంభవించకుండా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుళ్లను పూజించారు ప్రస్తుత ఏల్ నినో ప్రభావాల వల్ల సకాలంలో వర్షాలు పడవేమోనని డ్యాములు నిండక పాడిపంటలకు నీరు అందదేమోనని,పంటలు పండక దేశవ్యాప్తంగా కరువు సంభవిస్తుందేమోనని ప్రచారాలు జరుగుతున్న వేళ ప్రజలు రైతులు, యువకులు, మహిళలు వాళ్ళు పూజించే దేవుళ్లకు వర్షాలు కురవాలని మొక్కులు చెల్లిస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో రామాలయ చైర్మన్ వేమూరి చిన్న వెంకయ్య, వేమూరి వెంకటయ్య,నిగడాల వీరయ్య, వేమూరి కృష్ణయ్య, రామాలయ పూజారి, తిపిరిశెట్టి వీరయ్య, తేలూరి ఉపేంద్ర వెంకటేశ్వర్లు, తిపిరి శెట్టి నిర్మల, సరస్వతి, లక్ష్మి, భవాని, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు

## బాలాజీ నగర్ లో పోలీసుల భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### - సరైన పత్రాలు లేని 25 బైకులు, ఒక కారు సీజ్

**కోదాడ, జూలై 26(మీడియా టుడే)-:**



నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో పోలీసులు ఆదివారం భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 25 మోటార్ సైకిళ్లు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్ఐలతో పాటు 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం నుండి గంజాయి మహమ్మారిని పూర్తిగా తరిమివేసి, యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలు కష్టార్జితాన్ని వృథా చేసుకోకుండా ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. పట్టణంలో ఇళ్ల యజమానులు కొత్తవారికి, గుర్తింపు కార్డులు లేని వారికి ఇళ్లను అద్దెకు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రయాణాల్లో వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు, జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ కోరారు. చట్ట వ్యతిరేక పనులకు, నేరాలకు పాల్పడితే ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు గొడవలకు దూరంగా ఉంటూ చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. పట్టణంలో ఎక్కడైనా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100, డయల్ 112 లేదా సైబర్ నేరాల కోసం 1930 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో SIR సమీక్షా సమావేశం విజయవంతం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో, డివిజన్ ూ×= ఇంచార్జి నవారు మల్లా రెడ్డి అధ్యక్షతన ూ×= ప్రక్రియపై సమీక్షా సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో కొనసాగుతున్న SIR (Special Intensive Revision) కార్యక్రమం పురోగతిని సమీక్షించి, బూత్ స్థాయి కార్యకర్తలు మరియు సంబంధిత బాధ్యులకు పలు సూచనలు చేశారు. ఓటరు నమోదు, సవరణలు, ఇంటింటి సర్వే తదితర అంశాలను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, బూత్ స్థాయి ఇంచార్జులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.

# విద్యార్థుల సమరం గెలిచింది

## - ముహమ్మద్ ముజాహిద్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అపారమైన ఆశలతో, చెరగని పట్టుదలతో పోరాట క్షేత్రంలోకి దిగిన అభాగ్య విద్యార్థుల ఆక్రోశం చివరికి జంతర్ మంతర్ వీధులను దాటి అధికార పీఠాలను కదిలించివేసింది. కొద్ది వారాల క్రితం వరకు ఊహకు కూడా అందని కార్యాన్ని యువశక్తి సాకారం చేసి చూపించింది. ఆరని నిరసన జ్వాలలు, జంతర్ మంతర్ సాక్షిగా సాగిన ధర్నాలు, దేశవ్యాప్తంగా అట్టుడికిన విద్యార్థుల అసంతృప్తి, అంతకంతకూ పెరిగిన రాజకీయ ఒత్తిడికి తలవొగ్గక తప్పలేదు. ఆ దెబ్బకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన కుర్చీని దిగిపోవాల్సి వచ్చింది! ప్రభుత్వం రద్దయిన పరీక్షలను తిరగరాయడానికి ఒప్పుకుంది, సిబిఐ విచారణకు తలవంచింది, విద్యాశాఖ నాయకత్వాన్నే మార్చేసింది. పైకి చూడటానికి ఇది విద్యార్థుల మహా ఉద్యమానికి లభించిన అద్భుత విజయమే కావచ్చు. కానీ, సింహావలోకనం చేసుకుంటే ఉద్భవించే అసలు ప్రశ్న ఒక్కటే ఒక్క రాజీనామా భారతీయ విద్యా వ్యవస్థకు తగిలిన లోతైన గాయాలను మాన్పించగలదా?లిఈ సమరం వెనుక ఏ రాజకీయ నీడలూ లేవు, ఏ స్వార్థ ప్రయోజనాలూ లేవు. దీని వెనుక ఉన్నదల్లా రేయింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది యువతీ యువకుల వేదన! తల్లిదండ్రుల చెమట చుక్కలు, వారి జీవితకాల కష్టం, కుటుంబాల భవిష్యత్ కలలు... అన్నింటినీ ఒక్క పరీక్షపై పణంగా పెట్టిన నిరుపేద, మధ్యతరగతి బిడ్డల కన్నీటి నిరసన ఇది. కొందరు అవినీతి తిమింగలాల లంచగొండితనం తమ జీవితాలను బుగ్గిపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం అన్యాయానికి బానిసకావడమేనని గ్రహించి, తిరగబడ్డ అగ్నికణం ఈ ఉద్యమం! ప్రభుత్వం కూడా తలవంచక తప్పని మహా ప్రవాహంగా ఇది మారింది. “దేశద్రోహ శక్తులు ఈ పరిస్థితులను వాడుకోకూడదని, యువత భవిష్యత్తు రాజకీయ చదరంగంలో పావుగా మారకూడదని రాజీనామా చేస్తున్నా” అని సదరు మంత్రిగారు లేఖలో రాసుకోవచ్చు. కానీ, ముసుగు తీసి చూస్తే అక్కడ కనిపిస్తున్న సత్యం చాలా స్పష్టం---ఆ రాజీనామా ప్రజా ఆగ్రహానికి భయపడి ఇచ్చినదే కానీ త్యాగం కాదు! జంతర్ మంతర్ వీధుల్లో ఆ యువత మౌనంగా ఉండి ఉంటే, దేశమంతా ఈ నిరసన జ్వాలలు వ్యాపించకపోతే... ఈ రాజీనామాలు వచ్చేవా? ఇక్కడే ప్రజాస్వామ్య అసలు సౌందర్యం ఉంది. ప్రజల గొంతుక ఎంత శక్తివంతమైనదో, అది అధికార పీఠాల పునాదులను సైతం ఎలా కదిలించగలదో ఈ పోరాటం నిరూపించింది. అయితే, ఈ సంఘటన మన విద్యా వ్యవస్థలోని కుళ్ళిన కోణాన్ని పటాపంచలు చేసింది. పరీక్షల పేపర్ లీకేజీలు అనేది ఇప్పుడు అప్పుడప్పుడు జరిగే పొరపాటు కాదు, అదొక భయంకరమైన వ్యాధిలా వ్యవస్థను పీల్చిపిప్పి చేస్తోంది. గడిచిన కొన్నేళ్లలో అనేక రాష్ట్రాల్లో పేపర్ లీకుల వల్ల పదుల సంఖ్యలో పరీక్షలు రద్దయ్యాయి. లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలు చీకటిమయమయ్యాయి. కానీ ప్రతిసారీ జరిగేదేమిటి? కొందరిని అరెస్ట్ చేయడం, కొన్ని కమిటీలు వేసి కాలయాపన చేయడం, ఉచిత హామీలు గుప్పించడం... ఆ తర్వాత మళ్లీ కథ మొదటికి రావడం! ఈసారి కూడా కేవలం ఒక మంత్రి మారి, ఆ కుళ్ళిపోయిన వ్యవస్థ అలాగే ఉండిపోతే... ఈ విజయం కేవలం ఒక భ్రమ మాత్రమే!మనకు కావాల్సింది కేవలం వ్యక్తుల మార్పు కాదు, వ్యవస్థల మార్పు! పరీక్షలను పేపర్ లీక్ మాఫియా రాక్షస కోరల నుంచి శాశ్వతంగా విముక్తి చేయాలి. పరీక్షా బోర్డులకు రాజకీయ జోక్యం లేని పూర్తి స్వయంప్రతిపత్తిని కల్పించాలి. పారదర్శకమైన ఆధునిక సాంకేతికతను రంగంలోకి దించాలి. అన్నింటికంటే ముఖ్యంగా--- లక్షలాది మంది బిడ్డల భవిష్యత్తుతో ఆడుకునే నరరూప రాక్షసులకు జీవితంలో కోలుకోలేని విధంగా కఠినమైన శిక్షలు పడాలి!పోటీ పరీక్షల్లో నిష్పాక్షికత, పారదర్శకత లేకపోతే యువతకు వ్యవస్థపై నమ్మకమే పోతుంది. వచ్చే ఏడాది నుంచి 'నీట్' పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష గా మారుస్తున్నామని చెప్పడం మంచి పరిణామమే కావచ్చు. కానీ సాంకేతికత అనేది కేవలం ఒక సాధనం మాత్రమే, అది న్యాయానికి గ్యారంటీ ఇవ్వలేదు! నడిపించే మనుషుల్లో నైతికత, పర్యవేక్షణలో నిజాయితీ లేకపోతే. మనిషి చేసే మోసాన్నే కంప్యూటర్ కూడా పునరావృతం చేస్తుంది. ఈ చారిత్రాత్మక పోరాటం సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది. నేటి యువత కేవలం ఉద్యోగం కోసం ఎదురుచూసే అభ్యర్థులు మాత్రమే కాదు, తమ హక్కుల కోసం పోరాడే రక్షకులు! శాంతియుత మార్గంలో, రాజ్యాంగబద్ధంగా పోరాడి ప్రభుత్వాన్ని సైతం దిగివచ్చేలా చేయవచ్చని వారు చాటిచెప్పారు. ఇది ఏ ఒక్క సంఘానికో, పార్టీకో దక్కిన విజయం కాదు. భారతీయ యువశక్తి యొక్క అజేయమైన ఐక్యతకు లభించిన విజయం!కానీ, ఈ విజయోత్సవాల సమరంలో ఒక చేదు నిజాన్ని విస్మరించవద్దు. ఈ రాజీనామా అనేది మనం చేరుకోవాల్సిన గమ్యం కాదు, మార్గంలో ఒక మైలురాయి మాత్రమే! రాబోయే రోజుల్లో పరీక్షల వ్యవస్థ నిజంగానే పారదర్శకంగా, సురక్షితంగా, అక్షరాలా నమ్మదగినదిగా మారితేనే. ఈ ఉద్యమానికి చారిత్రక ప్రాధాన్యత దక్కుతుంది. అలా కాకుండా, కొద్ది నెలల తర్వాత మళ్లీ ఏదో ఒక పరీక్ష పేపర్ లీక్ అయి, మళ్లీ మన బిడ్డలు కన్నీళ్లతో రోడ్లపైకి వచ్చి, అవే పాత హామీలను వినాల్సి వస్తే... మనం ఒక వ్యక్తిని మాత్రమే మార్చాం, పీడ కలలాంటి వ్యవస్థను కాదు!

# వర్గ పోరాట దృక్పథంతోనే కుల నిర్మూలన

## ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమ విజయం




మతోన్మాద పాలకుల వల్ల దేశంలో పెరుగుతున్న అసమానతలుకెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబుప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను పరిష్కరించడానికి, కుల నిర్మూలన సాధించడానికి వర్గ పోరాట దృక్పథం ఒక్కటే మార్గమని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ శ్రీనివాస డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కెవిపిఎస్ సంగారెడ్డి జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులలో ఆయన కులం వర్గం అనే అంశంపై క్లాస్ బోధించారు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మద్దూరి శివకుమార్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారుకెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ వర్గ పోరాటం ఒక్కటే సమాజ మార్పుకు చోదక శక్తిగా ఉంటుందన్నారు ఒక కులాన్ని మరొక కులంతో ఘర్షణ పడితే పీడిత వర్గఐక్యతకు ఆటంకం కలుగుతుందన్నారు అన్ని కులాల్లోని పీడిత వర్గం ఒకటైతే సమాజం మార్పుకు సంఘటితశక్తి వస్తుందన్నారు కుల సమస్యను కూడా కులంతో పరిష్కరించలేమన్నారు కుల సమస్యను సైతం వర్గ పోరాట దృక్పథం తోనే పరిష్కరించబడుతుందన్నారు సమాజంలో పెరుగుతున్న అన్ని రకాల అసమానతలను తొలగించడానికి వర్గ పోరాటం ఒక్కటే ఏకైక ఆయుధమని చెప్పారు సామాజిక రంగంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న అణిచివేత కుల పీడనను అంతం చేయడానికి అన్ని కులాలలోని పీడిత వర్గం ఐక్యంగా కుల సమస్యపై వివక్ష అసమానతలపై సమైక్యంగా ఉద్యమాలు చేపట్టాలన్నారు కుల సమస్య అంటే కేవలం దళితుల సమస్యగా చూడకూడదని అది దేశం సమస్యగా చూడాలని చెప్పారు నేటికీ భూమి చదువు అన్నింటికీ మెజారిటీ ప్రజలుగా ఉన్న శూద్రులు దళితులు దూరం చేయబడ్డారని చెప్పారు హిందువులం దరూ బంధువులు అని పేర్కొనబడే ఆర్ఎస్ఎస్ విహెచ్పి బజరంగ్దళ్ సంస్థలు అట్టడుగు వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై ఏ ఒక్కనాడు అయినా నోరు తెరిచారా అని ప్రశ్నించారు. దళితులను గుడిలోకి రానీయకుండా అనేక రూపాల వివక్ష కొనసాగుతుంటే కుల వ్యవక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా ఏనాడైనా సంఘ్ పరివార్ శక్తులు వాటికి వ్యతిరేకంగా కృషి చేశాయా? అని ప్రశ్నించారు. బీజేపీ 12ఏండ్ల కాలంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు 300 రేట్లు పెరిగాయని చెప్పారు ఎన్ సి ఆర్ బి లెక్కల ప్రకారం ఏడాదికి లక్ష ఇరవై వేల దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు దేశ వ్యాప్తంగా నెలకు పదివేల దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు బిజెపి అధికారంలోకి వచ్చాక దళితుల బ్రతుకులలో అభద్రత అశాంతి పెరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చడానికి కేంద్ర బీజేపీ సర్కార్ నీతి అయోగ్ ద్వారా దళితులకు బడ్జెట్ దక్కనీయకుండా చేసిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేయడమే కాకుండా విబిజి రాంజీ బిల్లు అమలు చేయడం ద్వారా కోట్లాదిమంది దళితుల నోటికాడ బుక్క లాక్కుందని చెప్పారు ఇటీవల దేశవ్యాప్తంగా విద్యార్థి యువతరం నియంత మనువాద పాలనకు వ్యతిరేకంగా సాగించిన సమరం దేశంలో విద్యార్థి యువతరం అందరికీ స్ఫూర్తినిస్తుందన్నారు నియంత ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగిన పోరాటానికి తలవంచక తప్పలేదని అన్నారు విద్యార్థి ఉద్యమాన్ని అనేక రకాలుగా అప్రతిష్టపాలు చేయడం అబద్ధాలు అసత్యాల ద్వారా పక్కదోవ పట్టించడానికి ప్రయత్నించినప్పటికీ మొక్కవోని దీక్షతో కేంద్రం మెడలు వంచేంతవరకు సాగించిన పోరాటం ఈ తరం చేసిన మరో స్వాతంత్ర పోరాటం అని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థి యువతరం విజయంగా పేర్కొన్నారు రాబోయే రోజులలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని పూర్తిగా రద్దు చేసే వరకు నీటి పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి తెచ్చేంత వరకు విద్యార్థి యువజనలు ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఇస్తామన్న మాట నీటి మూటగా మారిందని భవిష్యత్తులో ఉద్యోగాల కల్పన కోసం యువతరం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పల్లెల్లో ప్రశాంతంగా జీవనం సాగించే పేదలలో మత ఘర్షణలు కుల గర్షణలు సృష్టించి తమ పబ్బం గడుపుకోవడానికి కొన్ని రాజకీయ శక్తులు కుట్రలు చేస్తాయని వారి ట్రాప్ లో పడకుండా పేదలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు కెవిపిఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించామని చెప్పారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు దళితులలో చైతన్యం పెరిగిందన్నారు అగ్రకుల ఆధిపత్యశక్తులను ఎదుర్కొనే ధైర్యం వచ్చిందని చెప్పారు నారాయణఖేడ్ ప్రాంతంలో నేటికీ కులవివక్ష అంటరానితనం కొనసాగుతుందని చెప్పారు కులవివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన సామాజిక ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ తరగతులలో కేవీపీ ఎస్ జిల్లా కార్యదర్శి పెద్దాపురం అశోక్ సంఘ నిర్మాణం పనిపద్ధతులు కర్తవ్యాలు అనే అంశం పై క్లాసు బోధించారు. ఈ తరగతులలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, కొఠారి నర్సింహులు,గణపతి, మల్లేష్ సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ జై కుమార్ అరుణ్, చరణప్ప తదితరులు పాల్గొన్నారు కొఠారి నర్సింహులుకేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులునారాయణ ఖేడ్

# “మన సమాజం లేకుండా మనంలేం

## -హాస్టల్ కతలు పుస్తకావిష్కరణ లో కవి, కథకులు విశ్రాంత ఐ.ఏ.స్ ఆఫీసర్ అంగలకుర్తి విద్యాసాగర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మన సమాజాన్ని పట్టించుకోకుండా బతకలేమని వ్యవస్థల్ని మార్చడానికి ఎవరో ఒకరు నిబద్ధత తో తమ పని తాము చేయడమే కోమాకుల సీతారాములు రాసిన హాస్టల్ కతల సారాంశమని కవి, రచయిత విశ్రాంత ఐఏఎస్ అధికారి అంగలకుర్తి విద్యాసాగర్ అన్నారు ఆదివారంనాడు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో బహుజన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి , విమర్శకులు, కాళోజీ అవార్డు గ్రహీత డా.సీతారాం అధ్యక్షతన కథకుడు విశ్రాంత హాస్టల్ వార్డెన్ కోమాకుల సీతారాములు రాసిన హాస్టల్కతలు పుస్తకావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సినది మన మూలాల్ని మరిచిపోకపోవడమేనన్నారు. హాస్టల్ కతలు లో యదార్థ సంఘటనల అనుభవాన్ని సీతారాములు రాశారని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భాంగ్రా భూక్యా మాట్లాడుతూ తనజీవితంలో జరిగిన హాస్టల్ సంఘటనలే హాస్టల్ కతలలో కనిపిస్తున్నాయని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కవి విమర్శకులు కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు మాట్లాడుతూ ముప్పై ఏళ్ల క్రితం వెలువడిన హాస్టల్ కతలు ఇంకా వాటి ప్రాసంగిత ఉండటం వ్యవస్థ లో రావాల్సిన మార్పు వచ్చిందా లేదా అనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న టీ జిఓ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారాములు లో నిబద్ధత నిజాయితీ ప్రశ్నించే తత్వం ఉన్న వార్డెన్ కావడం వలన ఇటువంటి కథలు రాశారు న్నారు. అనంతరం సీతారాములు శిష్యుడు ప్రముఖ సినీ గేయ రచయిత,సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోని ఘనంగా సన్మానించారు .స్పందనగా ఆయనమాట్లాడుతూ తనకు తెలుగు భాష ను నేర్పిన గురువు, ఈ స్థాయిలో ఉండటానికి హాస్టల్ వార్డెన్ గా తనలాంటి ఎందరో గిరిజన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన అక్షర యోధుడని కొనియాడారు. ఖమ్మంజిల్లాఅంబేద్కర్, సోక్రటీస్, డార్విన్ గా తన గురువు నిలిచారని ప్రశంసించారు. ఘనంగా భీమ్స్ ని కవులు రచయితలు కళాకారులు సన్మానించారు. తన గానంతో సభను రంజింప చేశారు. ఆయన తల్లి తండ్రి ని సత్కరించారు. పుస్తకాన్ని కవి, కథకులు రాచమల్ల ఉపేందర్ సమీక్ష చేస్తూ సత్యం కోసం పోరాటం చేసిన



యోధుడిగా అభివర్ణించారు చివరగా రచయిత దంపతులను ఘనంగా సత్కరించారు. తొలుత గాయకులు పాడిన పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లెనిన్ శ్రీనివాస్,పంజాల అయిలయ్య, కటుకోజ్వలరమేష్ ,కె.రామారావు, అరుణకుమారి వెంకటేశ్వరరావు ఖుర్షీద్ ,జి.శ్రీనివాసరావు,మొగిలి, లింగాల రవికుమార్,కొమిరె వెంకన్న,జి.వీరన్న కార్డియాల జిస్ట్ సీతారాం సుబ్బారావు , పిచ్చి రెడ్డి నాగేశ్వరరావు మల్లేశం గోపాలరావు ,యం సుబ్బయ్యతదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, జూలై 27, 2026

## బండ్లగూడ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బొడ్డు రాయి నిర్మాణానికి తన వంతు సాయంగా రూ. 2 లక్షల 51వేల నగదును అందజేసిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 26 :**
జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి బొడ్డు రాయి నిర్మాణానికి పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన వంతు సాయంగా రూ.2 లక్షల 51వేల ( రెండు లక్షల యాభై ఒక్క వేల ) నగదును అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడం,పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురవాలని, గ్రామాన్ని అంటువ్యాధులు, చెడు శక్తుల నుంచి కాపాడాలని గ్రామదేవతను ప్రార్థించే బొడ్రాయి ప్రతిష్ఠ తెలంగాణ సంస్కృతిలో ఒక ముఖ్య భాగమని తెలిపారు. ఈ దైవ కార్యక్రమానికి తన వంతు సహాయంగా రూ.2లక్షల 51వేల నగదును అందించామన్నారు. ప్రజల క్షేమాభివృద్ధి కొరకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి పంతులు, మాజీ సర్పంచ్ జయమ్మ,జెపి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ భరత్,గొల్ల కృష్ణ యాదవ్,దప్పు మల్లేష్, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, రవీంద్రాచారి, కార్ రాజు , సన్నీ యాదవ్, మెట్టు కళ్యాణ్ యాదవ్, సాయి చరణ్ యాదవ్, వడ్డే సురేందర్ జి మల్లేష్, గోపాల్, లక్ష్మణ్ యాదవ్ ,దశరథ్ శ్రీశైలం ముదిరాజ్ , ప్రభు సింగ్, కుర్ర శ్రీను, కుర్ర ప్రభాకర్, దప్పు రాజు, అర్జునయ్య విగ్నేష్, మహమ్మద్ అబ్బాస్ మియా, తదితరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో కోటపాటి రుక్మారావుకు ఘన సన్మానం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గల ఫ్రీడమ్ పార్క్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్,మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఎస్.ఎం. అరుణ్ కుమార్, ఈఎస్ఎం అసోసియేషన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు, అధ్యక్షులు సుభాని, మాజీ సైనిక్ ఉద్యోగులు హనుమంతరావు, ఎన్.రమేష్, మాజీ సైనికులు తదితరులు పాల్గొని కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఈ సన్మానం తనకు లభించిన విలువైన గుర్తింపుగా భావిస్తున్నానని, తనను గౌరవించిన మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరుల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

## వడ్డేర బస్తీ ప్రజలకు అండగా ఉంటా

### రామచంద్రాపురం బిజెపి అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జులై 26 :**
వడ్డేర బస్తీని సందర్శించి, అక్కడి ప్రజలతో ఆత్మీయంగా సమావేశమై వారి సమస్యలను బస్తీవాసులు ప్రధానంగా నీటి సమస్య గురించి వివరించగా, వెంటనే స్పందించిన రామచంద్రాపురం బిజెపి మండలాధ్యక్షులు నర్సింగ్ గౌడ్ బోర్‌వెల్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి వెంటనే స్పందించే నాయకత్వానికి ఇదే నిదర్శనమని, ఈ సందర్భంగా వడ్డేర బస్తీ ప్రజలు ఎన్. నర్సింగ్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వడ్డేర సంఘం సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు

**ఏటూరునాగారం, మీడియా టుడే:**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ముదురుకోళ్ల స్రవంతి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, తాడూరి రఘు, కర్ర రవీందర్, 13వ వార్డు సభ్యులు ఆవుల అక్షయ లక్ష్మీనారాయణ, మాజీ 13వ వార్డు సభ్యులు జగన్నాథం నాగసాగర్, యూత్ ప్రెసిడెంట్ బాలకృష్ణ బోగిరి, కార్యకర్తలు చిన్నిపెల్లి నాగరాజు, కందుకూరి నీలకంఠం, గిలి కత్తుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటుపై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 26**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి సయ్యద్ రియాజ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సుస్థిర నిర్మాణం కోసం బాసిల్లస్ సబ్టిలిస్ బాక్టీరియాను జోడించి స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటు సూక్ష్మ నిర్మాణ విశ్లేషణపై ప్రయోగాత్మక పరిశోధన' చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమరాజు పొల్లాయి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటులో బాసిల్లస్ సబ్టిలిస్ బాక్టీరియా యొక్క వినూత్న అనువర్తనాన్నిఅన్వేషించినట్టుతెలిపారు. ప్రయోజనకరమైన బాక్టీరియాను చేర్చడం ద్వారా కాంక్రీటు సూక్ష్మ పగుళ్లను స్వయంగా ఎలా బాగు చేసుకోగలదో, తద్వారా దాని మన్నికను గణనీయంగా పెంచి, నిర్మాణాల సేవా జీవితాన్ని పొడిగించి, నిర్వహణ ఖర్చులను ఎలా తగ్గించగలదో ఈ పరిశోధన నిరూపించిందన్నారు. బాక్టీరియా స్వీయ-పునరుద్ధరణ సాంకేతికత, కాంక్రీటు యొక్క దీర్ఘకాలిక పనితీరును, స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుందని, అదే సమయంలో పర్యావరణ సుస్థిర, పర్యావరణ అనుకూల నిర్మాణ పద్ధతులను ప్రోత్సహిస్తుందని ఈ అధ్యయనం బలమైన శాస్త్రీయ ఆధారాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు, మన్నిక, సుస్థిరతను మిళితం చేసే తదుపరి తరం నిర్మాణ సామగ్రి అభివృద్ధికి విలువైన తోడ్పాటును అందిస్తాయని భావిస్తున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన స్వీయ-పునరుద్ధరణ కాంక్రీట్, అధునాతన నిర్మాణ సామగ్రి, సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగాలలో భవిష్యత్ అధ్యయనాలకు ఒక ముఖ్యమైన సూచనగా ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ఇది ఆవిష్కరణ, శాస్త్రీయ నైపుణ్యం ద్వారా వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ సవాళ్లను పరిష్కరించే అధిక-ప్రభావ పరిశోధనను ప్రోత్సహించాలనే గీతం నిబద్ధతను కూడా బలపరుస్తోందన్నారు. డాక్టర్ సయ్యద్ రియాజ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర సీహెచ్. అఖిలేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, పరిశోధన పట్ల ఆయన అంకితభావాన్ని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ రియాజ్ కృషి సుస్థిర నిర్మాణ సాంకేతికతలకు అర్థవంతమైన తోడ్పాటును అందిస్తుందని, అలాగే ఈ రంగంలోని భవిష్యత్ పరిశోధకులకు స్ఫూర్తినిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేసినట్టు తెలిపారు.

# వర్షం కొరకు కోదాడ క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

**కోదాడ, జూలై 26 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన వర్షపాతం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, కాలువల ద్వారా నీరు అందక సాగు భూములు బీడుగా మారుతున్నాయని, ఎండిపోయిన పంటలను చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్న దయనీయ పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ ఆశించిన మేర వర్షాలు లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవుడు తన కృపను చూపి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని ప్రార్థించారు.ఈ ప్రత్యేక ప్రార్థనలో సంఘంలోని చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఏకమనస్సుతో పాల్గొని, రైతుల సంక్షేమం, పంటల అభివృద్ధి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని హృదయపూర్వకంగా దేవునికి ప్రార్థనలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జేపీసీ ఉద్యమ సేవలకు దొమ్మాటి కిరణ్ కుమార్ రావుకు జాతీయ అవార్డు

### ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జాతీయ పురస్కారంతో ఘన సత్కారం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం.. ఉద్యమ సేవలను కొనియాడిన ప్రముఖులు



**ఉప్పల్, జూలై 26 (మీడియా టుడే ప్రతినిధి):**
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, దొడ్డి కొమురయ్య హాల్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు దొమ్మాటి కిరణ్ కుమార్ రావుకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జాతీయ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై అవార్డును ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పాత్ర అత్యంత కీలకమైందన్నారు. రాష్ట్ర సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాల వ్యాప్తంగా నిరాహార దీక్షలు, రోడ్ల దిగ్బంధాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో జేపీసీ కన్వీనర్‌గా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు అందించిన సేవలు, చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు.అవార్డు అందుకున్న అనంతరం దొమ్మాటి కిరణ్ కుమార్ రావు మాట్లాడుతూ తనకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించేందుకు సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర సర్వేలో బీఎల్ఏలతో సమన్వయ సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**బాలాపూర్ ( మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 26 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం మన్సాన్‌పల్లి గ్రామంలో ఆదివారం (జూలై 26, 2026) ఎస్ఐఆర్ (రాజూవవిఋశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్ల (బీూూ)తో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, బీఎల్ఏలు పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై చర్చించారు. ప్రతి అర్హ ఓటరు వివరాలు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొక్క జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మహేశ్వరం మండల ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ మదన్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, మహేశ్వరం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, కోళ్లపడకల్ సర్పంచ్ చేపొంగి ప్రవీణ్, తుమ్మలూరు ఉపసర్పంచ్ సంగారెడ్డి, సుభాన్‌పూర్ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, కాంగ్రెస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నడికుడా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మన్సాన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, కల్వకోల్ కంటెస్టెంట్ సర్పంచ్ తిరుమల సుధాకర్, బీఎల్ఏలు మైపాల్ రెడ్డి, మొహమ్మద్ సాబీర్, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ అన్వర్ ఖాన్, గడగూటి జంగయ్య ముదిరాజ్, కాకి శివరామకృష్ణ ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, ముచ్చింతల శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.



# దొమ్మాటి శివకుమార్‌కు మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు

### బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఘన సత్కారం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం.. ప్రజాసేవను కొనియాడిన నల్ల రాధాకృష్ణ



**ఉప్పల్, జూలై 26 (మీడియా టుడే ప్రతినిధి):**
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఛత్రపతి సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్కు ప్రతిష్ఠాత్మక మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై అవార్డును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం నుంచి విద్య, సామాజిక న్యాయం, బహుజనుల అభ్యున్నతి, యువత చైతన్యం, ప్రజాసేవ రంగాల్లో దొమ్మాటి శివకుమార్ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు.అవార్డు అందుకున్న అనంతరం దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, సమాజ సేవలో నిమగ్నమైన ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాల సాధనకు, సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో సేవలందిస్తానని తెలిపారు.

మీడియా టుడే

సోమవారం, జూలై 27, 2026

## ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఉద్యమకారుడు హరీష్

**కాగజ్ నగర్ మీడియా టుడే జూలై 26**



తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి కాగజ్నగర్ పట్టణం కు ఆదివారం విచ్చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని చింతలమానేపల్లి మండలం లోని బాబాసాగర్ గ్రామానికి చెందిన విద్యావేత్త, ఉద్యమకారుడు హరీష్ ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడు హరీష్ మాట్లాడుతూ..నేను ఒక ఉద్యమ కారునిగా చాలా గర్వ పడుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకునిగా, లాటి తూటాలకు భయపడకుండా బాష్మయువు ప్రయోగాలకు బెదరకుండా జేఏసీ చైర్మన్ కోదండరాం అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమానికి ఊపిరి పోసి గుండె ధైర్యంతో ఎదురు నిలబడ్డ ప్రతి ఒక్క ఉద్యమకారునికి న్యాయం చేయాలని మా గురువు తో చెప్పడం జరిగిందని, 2009 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఎన్నోసార్లు ధర్నాలు రాస్తా రోకోలు సకాలజనుల సమ్మె వంట వార్పు ఇలా ఎన్నో కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం

### డీసీసీ అధ్యక్షుడు, ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 26):**



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్యాని విజయానికి నిదర్శనమని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. కేంద్రమంత్రి రాజీనామాతోనే సమస్య ముగిసినట్లుకాదని నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని. ఇదే కాకుండా పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మోదుబావిగూడెం - ఉప్పలపహాడ్ - కప్రాయిపల్లి బి.టి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**



హైదరాబాద్ బాబ్జారాహిల్స్ లో ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్ ఉ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని గ్రామ ప్రజలు కలిశారు. ఈ సందర్భంగా కప్రాయిపల్లి నుండి మోదుబావిగూడెం మీదుగా ఉప్పలపహాడ్ వరకు 6 కి.మీ. బి.టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండటం వల్ల ఇరు గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి గాను ఇరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప, మోదుబావిగూడెం మాజీ సర్పంచ్ కోల రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, యూత్ అధ్యక్షులు కవిడే సందీప్, బబ్బూరి అనిల్, వంగల సుధాకర్, కవిడే మల్లేష్, కవిడే సురేష్, కవిడే నర్సింహ, ఉమేష్ చారి, బండ నరేందర్, గంధమాల అయోధ్య, లోడి శ్రీకాంత్ మరియు ఇతర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో కాంగ్రెస్ BLA\తో SIR ఓటర్ల సవరణ కార్యక్రమం

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 26 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్-58లో ఈ రోజు SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 37 మంది BLA\తో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి TPCC తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు, తప్పులు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలని BLAలకు సూచించారు. ఈ కార్యక్రమంలో SIR ఇన్‌చార్జి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య పాల్గొని, ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని దీూాలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దీూాలు ఉత్సాహంగా పాల్గొని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పేకాటస్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**12మందిపై కేసు నమోదు..**

**26వేల నగదు స్వాధీనంతోపాటు 11ఫోన్లు సీజ్ ఎస్సై జగదీశ్వర్**

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 26**




చిగురుమామిడి మండల పరిధిలోని రేకొండ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన ఈ దాడిలో 12మంది పేకాటరాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 26వేల రూపాయల నగదుతోపాటు, జూదానికి ఉపయోగిస్తున్న 11స్మార్ట్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సురేందర్ రెడ్డి ప్యానెల్ ఏకగ్రీవ ఎన్నిక,



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఎన్నికలు స్థానిక ప్రభుత్వ ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలోనిర్వహించారు, ఎన్నికలలో డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున అధ్యక్షులు డా. పి విజయ్ కుమార్, కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కోశాధికారి డా. ఎస్ శ్యామలాదేవి, ఉపాధ్యక్షులుగా డా. కుక్కల కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు డా. ఎన్ మాధవరావు హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ గోపి మాట్లాడుతూ డా. కే సురేందర్ రెడ్డి గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా జూనియర్ కళాశాల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ధి పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని ఎన్నుకోవటం అభినందనీయమని తెలియజేశారు. డా. ఎన్ మాధవరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వంతో కలిసి పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డి రమేష్ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో డా. కే కిరణ్ కుమార్, డా. పానుగోటి రవికుమార్, డా. వి బ్రహ్మం, డా. బూరుగు శ్రీనివాస్, డా. డి సుజాత, డా. ఐ కిరణ్ కుమార్, పి శ్రీనివాస్, డా. ఎస్ బాబు, డా. పూర్ణచందర్రావు, డా. శ్యాం ప్రసాద్, డా. శ్రీనివాస్ కుమార్, సిహెచ్ మల్లేశం, డా డి అరుణ, డా . శ్రీరామ్ రాకేష్, కే. రవికుమార్, డా. సిహెచ్ శ్రీనివాస్, డా. గంటయ్య గుప్తా, డా. సర్వేశ్వరరావు, సుజిత్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి బిజెపి లాడాయి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 26):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశం అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, నరేష్ చారి, ఆధ్వర్యంలో ఫీజులో బకాయి బిజెపి లాడాయి పోస్టర్ ను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలులి ఉండటం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని,15,000 వేల కోట్ల రూపాయలు ఇప్పటికీ చెల్లించలేదు. వెంటనే చెల్లించాలని,ఫీజులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు పరీక్షలు, సర్టిఫికెట్లు తీసుకోలేక , ఉన్నత విద్య విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని 40లక్షల విద్యార్థుల చదువులు ఉద్యోగ అవకాశాలు దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని,ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు రీయింబర్స్‌మెంట్‌ను రాజకీయ అంశంగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం చూడాలి. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అనిభవిష్యత్తులో కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రతి విద్యా సంవత్సరం సకాలంలో విడుదల చేసే విధంగా స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలన్నారు. ఎస్టి, ఏస్సీ, బీసీ ఉద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి. ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు నిర్వహిస్తుందని ధన్నోజు నరేష్ చారి హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారువిద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దనిపెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనిఫీజుల బకాయి --బీజేపీ లడాయి' ఉద్యమం



విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి తిరుమల్ యాదవ్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ, మహిళా మోర్చా నాయకురాలు జానకి, యువ మోర్చా నాయకులు పద్మ అనిల్, భగీరథ, శివాజీ నిశ్వంత్ మిద్దె రవి రంజిత్ సంతోష్ శివచంద్ర దేరంగుల శివ అరవింద్ రెడ్డి కల్వకుర్తి మండల యువమోర్చా అధ్యక్షులు నాప శివ ఆనంద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు చత్రపతి సాహు మహారాజును స్ఫూర్తిగా తీసుకోవాలి

### బీస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 26**

బహుజన సమాజ్ పార్టీ(బీస్పీ )ఆధ్వర్యంలో 124వ రిజర్వేషన్స్ డే కార్యక్రమాన్ని చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ రాంచందర్ హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, ఛత్రపతి సాహు మహారాజ్ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వెనుకబడిన ప్రజల కోసం 1902 జులై 26న 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మహనీయుడు చత్రపతి సాహుజి మహారాజ్ అన్నారు. బహుజనులకు రిజర్వేషన్లు సాధించేందుకు చేసిన చారిత్రక కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం రిజర్వేషన్లు ఎంత అవసరమో వివరించారు. రిజర్వేషన్లు బహుజనుల అభివృద్ధికి బలమైన పునాదిగానిలిచాయని పేర్కొన్నారు. అదేవిధంగా, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు తమ వంతు త్యాగాలు చేసి ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి కళ్యాణ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మిద్దె మహేష్ జిల్లా కార్యదర్శి బంకలి దాస్, కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి మునిస్వామి, అంజి, ప్రశాంత్, విధాత,బాలు, విక్రమ్, రామకృష్ణ, అశోక్, ప్రకాష్, నాగ శేషు, సాయికుమార్, దానయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ముందు మోదీ అహంకారం ఓడింది

### రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్.




**మీడియా టుడే నాగర్ కర్నూల జిల్లా ప్రతినిధి(జూలై 26)**

గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ప్రజా ఆందోళన ముందు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ అహంకారం ఓడిందని, ప్రజాస్వామ్యాల్లో పాలకులు ఎంత పెద్ద నియంతలైనా అంతిమ విజయం ప్రజలదేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ తెలియజేశారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాస్వామిక ఉద్యమం విజయ సాధించిన సందర్భంగా ఆదివారం విజయోత్సవాలు నిర్వహించారు. ముందుగా బాణాసంచా కాల్చి ఆ తర్వాత స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బాల నరసింహ ఫయాజ్ లు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోజ్ జనతా పార్టీ మరియు దేశంలోనే విద్యార్థి యువజన లోకమంతా ఏకమై ఉద్యమిస్తున్న ఒకపక్క సామాజిక కార్యకర్త సైంటిస్ట్ అయినా సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష 26 రోజులు చేసిన కేంద్ర ప్రభుత్వం అహంకారపూరితంగా మొండిగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలందరూ చూశారన్నారు ఎవరు ఎన్ని పోరాటాలు చేసినా ఈ దేశంలో మేము చెప్పిందే చట్టం మేము చేసిందే న్యాయమని విర్రవీగిన నరేంద్ర మోడీ వారి ప్రభుత్వ పెద్దలకు ఈ దేశ నవతరమైన జెన్ జి చక్కటి గుణపాఠం చెప్పిందని వారు తెలియజేశారు జులై 20వ తేదీన చలో పార్లమెంటుకు పిలుపునిచ్చిన సిజెపి ఇతర సంఘాల పిలుపుని అందుకున్న దేశ యువత లక్షలాదిగా దేశ రాజధాని చేరుకుంటే వాళ్లని అడ్డుకునే క్రమంలో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమైనదని వారు మండిపడ్డారు ఆందోళనలో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల ఢిల్లీ పోలీసులు చేసిన అగత్యాలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని వారి మండిపడ్డారు ఢిల్లీలో మొదలైన ఈ జెన్ జి విప్లవం దేశ నలుమూలలలో వ్యాప్తి చెంది ప్రభుత్వానికి ఊపిరాడకుండా చేసిన తరుణంలో ఈ దేశంలో తనకు ఎదురేలేదని విర్రవీగిన మోడీ తన అహంకారాన్ని వదిలి రాజీనామా చేయించాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. దేశంలో ఎవరు ఎంత పెద్ద అయినా దేశం కన్నా పెద్దవారు కాదనే విషయం గుర్తించాలని వారు తెలియజేశారు. ఒక్క విద్యాశాఖ మంత్రి కాదు దేశంలో ఆర్థిక శాఖ మంత్రి విదేశా వ్యవహారాల శాఖ మంత్రి రక్షణ మంత్రి పెట్రోలియం మంత్రి రోడ్డు రవాణా శాఖ మంత్రి ఇలా అనేకమంది మంత్రులు తమ బాధ్యతలు నిర్వహించడంలో అత్యంత ఘోరంగా విఫలమయ్యారని వీళ్ళని కూడా రాజీనామా చేయాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. జులై 20వ తేదీన దేశ రాజధానిలో దేశ భావి పౌరులు అయినటువంటి విద్యార్థి యువకులపై ఢిల్లీ పోలీసులు చేసిన ధమన కాండకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇక రానుంది పోరాటాల కాలమని ప్రజా హక్కులను అణిచివేస్తే అవి పెద్ద ఎత్తున ఉద్యమాలుగా మారుతాయి అనడానికి ఇదే నిదర్శనమని వారు తెలియజేశారు నీట్ పరీక్షల్లో పాల్గొని ఆత్మహత్యలకు గురైన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కో విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే ప్రకటించాలని దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని, లేని పక్షంలో ఇంతకు పది రెట్లు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చవిచూడక తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజాస్వామ్యానికి లోబడి ఉండకపోతే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని నాకు హద్దులేదని విర్రవీగిన నియంతలందరూ కాలగర్భంలో కలిసిపోయారని మోడీ నీ చరిత్ర కూడా అలాంటిదేనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తుమ్మల శివుడు, ఎండి కాజా మొయినుద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, టీ కిరణ్ కుమార్ నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కొత్త రామస్వామి, వంకేశ్వరం శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పర్వతాలు, వాసు, దాసు,సంతోష్, యాదయ్య, బాల పీర్, సంఘం కృష్ణ, కుమార్, నరసింహ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

## విద్యార్థి లోకానికి దక్కిన చారిత్రాత్మక విజయం

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య.

### నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్త నిరసనలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 26** : దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం, దేశంలోని లక్షలాది మంది విద్యార్థులు,యువత సాధించిన గొప్ప విజయమని బిఆర్ఎస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ మే 3న జరిగిన నీట్ పరీక్ష లీకేజీల వల్ల దాదాపు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా విద్యార్థి లోకం,యువత శ్రేణులు పిడికిలి బిగించి చేసిన తిరుగులేని పోరాటానికి మోదీ ప్రభుత్వం మోకాళ్ళపైనా దిగిరాక తప్పలేదని స్పష్టం చేశారు.'అధికారంలో ఉన్న వారి కంటే.. ప్రజల, యువత శక్తే ఎల్లప్పుడూ గొప్పదన్నారు.నీట్ అక్రమాలపై మొదటి నుంచి బిఆర్ఎస్ పార్టీ విద్యార్థుల పక్షాన నిలబడి నిలదీసిందని ఆయన అన్నారు. అక్రమాలకు కారణమైన వారికి కఠిన శిక్షలు పడేవరకు బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన ఈ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, దేశంలోని పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచాలని హితవు పలికారు . యువత ఆకాంక్షలను తొక్కేయాలని చూస్తే రాబోయే రోజుల్లో యువశక్తి ఉప్పెనలా మారి కేంద్ర ప్రభుత్వ పతనానికి దారి తీస్తుందని మామిడి అంజయ్య హెచ్చరించారు.

# సిజెపి పోరాటం అభినందనీయం

### కాంగ్రెస్ పార్టీ ఐఎన్ టి యు సి మహబూబ్ అలీ



**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 26):** బిజెపి పోరాటం అభినందనీయమని తన సత్తా ఏంటో కేంద్రానికి చూపిందని ధర్నాకు అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనడం నిత్యం వారి పోరాటంలో పాల్గొనడం దెబ్బలు తినడం అనునిత్యం పోరాటం చేసిన ఘనత రాహుల్ గాంధీ కి దక్కిందని రాహుల్ గాంధీ అభినందనీయమని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో పెద్దలు రేవంత్ రెడ్డి, ఇందిరా పార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేయడం, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, 22 తేదీన పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేయడం, అనునిత్యం సిజెపికి మద్దతుగా నిలుస్తూ వారి పోరాటంలో భాగస్వాములమైనందుకు గర్వపడుతున్నామన్నారు. వారి పోరాట ఫలితమే ఈరోజు కేంద్రం దిగివచ్చి కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం జరిగినది బీజేపీ నీ మెడలు వంచిన ఘనత కాక్రోచ్ జనతా పార్టీ వారినీ అభినందిస్తున్నట్లు తెలిపారు.

# లతా రాజా ఫౌండేషన్" ఆధ్వర్యంలో 22వ జాతీయ సేవా ధార్మిక అవార్డుల ప్రధానోత్సవం




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** "సమాజ సేవకు అంకితమైన మహనీయులను సత్కరించడం ద్వారా సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత."లి అనే ధ్యేయంతో,లతా రాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన 22వ జాతీయ సేవా ధార్మిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలోటి జి ఓ స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ,టీఎన్ జి ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ,టి జి ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మరియు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.సమాజ సేవలో విశిష్ట సేవలందించిన మహనీయులను ఘనంగా సత్కరించిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

# బోల్సాలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**తానూర్, జులై 26()** మండలంలోని ?బోల్సా గ్రామ పంచాయతీ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ సమస్యల నివారణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం గ్రామ సర్పంచ్ సీహెచ్. సుదర్శన్ యాదవ్ ప్రారంభించారు,?ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు,రాబోయే రోజుల్లో రైతులకు, వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# బీటీ రోడ్డు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### - మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



**అశ్వరావుపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధు (మీడియా టుడే )** అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో నూతనంగా చేపడుతున్న బీటీ రోడ్డు పనులను అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పనిని నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత ప్రభుత్వ అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు కాసాని పద్మశేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, సూరపనేని ఫణి, అల్లాడి వెంకట రామారావు, తడికమల్ల శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ తిరుమలశెట్టి వెంకన్న బాబు, అశ్వరావుపేట మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుపులేటి ఫణీంద్ర (నాని) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 26** ఇల్లంతకుంట మండలం లోని సోమవారం పేట గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి ఆధ్వర్యం లో గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు తీశారు అలాగే తొలి ఏకాదశి పండుగ జరుపుకున్నారు సోమారంపేట గ్రామము లో పోచమ్మ బోనాలు అన్ని కులస్తుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం వల్ల అలాగే ఆదివారం కావడంతో చాలా మంది గ్రామములో ఉన్న వారి వారి బంధువుల రాక తో గ్రామము లో చాలా పండుగ వాతావరణం తో పాటు సంతోషంగా ఉందని పలువురు కులస్తులు వ్యక్తం చేయడం జరిగింది అలాగే ఈ సందర్భంగా గ్రామస్తులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామములో పోచమ్మ బోనాలు తీయుట ఆనందంగా ఉందని మాకు ఆ పోచమ్మ తల్లి వర్షాలు సకాలంలో కురవాలని పాడిపంటలు పండాలని అందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పోచమ్మ దేవతను కోరుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి...మాజీ ఎంపీపీ లు ఉట్కూరు వెంకటరమణ రెడ్డి... వడ్డే శ్రీనివాస్ రెడ్డి... ఎ ఎం సి.డైరెక్టర్ సురేందర్ రెడ్డి..మాజీ సర్పంచ్ కసం శ్రీనివాస్ రెడ్డి..మరియు ఉప సర్పంచ్ పంచాయతీ పాలక వర్గం తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పాకనాటి రెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

### వర్షాలు కురవాలంటూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 26** వరుణదేవుడు కరుణించేలా చూడు తల్లో అంటూ చిగురుమామిడి మండల కేంద్రంలో పాకనాటి రెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లు,శివసత్తుల పూనకాలు,యువత కేరింతల నడుమ ఊరేగింపుగా గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ తల్లి ఆలయం ముందు పట్నం వేసి అమ్మవారి చరిత్రను వివరించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,వరుణదేవుడు కరుణించి వర్షం పడేలా చూడు తల్లో అంటూ పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుంటే వచ్చే సంవత్సరం మరింత వైభవంగా నిర్వహిస్తామని రెడ్డి సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పన్యాల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలుగూరి వెంకట రమణారెడ్డి, ఉపాధ్యక్షులు మడమడకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి కొమ్మూరి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పన్యాల శ్రీధర్ రెడ్డి,పన్యాల రామ్ రెడ్డి,పన్యాల సాహిత్ రెడ్డి,పన్యాల రాంరెడ్డి, మడమడకల కార్తీక్ రెడ్డి, మడమడకల సాగర్ రెడ్డి, చల్లారపు ప్రజున్ రెడ్డి,పన్యాల జగన్ రెడ్డి,దూలిమిట్ట నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ పన్యాల,ప్రభాకర్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,పన్యాల తిరుమల్ రెడ్డి,భూపతి రవీందర్ రెడ్డి, కొమ్మూరి మహేందర్ రెడ్డి, పన్యాల రాజేశ్వర్ రెడ్డి,పన్యాల రవీందర్ రెడ్డి,పన్యాల నాగేందర్ రెడ్డి,పన్యాల సమ్మారెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,కొత్త




మైపాల్ రెడ్డి, కొత్త ఇంద్రారెడ్డి,భూపతి మల్లారెడ్డి,భూపతి శ్రీనివాస్ రెడ్డి, దోమ తిరుపతిరెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి,పన్యాల వెంకటరెడ్డి,దోమ మారుతి రెడ్డి దూల్మిట్ట జైపాల్ రెడ్డి,పన్యాల జగన్ రెడ్డి,పన్యాల గోపాల్ రెడ్డి,బైరి ప్రభాకర్ రెడ్డి,భూపతి నాగిరెడ్డి,దోమ వాసుదేవ రెడ్డి,పన్యాల వీరారెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 27న జరిగే ధర్నాను జయప్రదంచేయండి

### డి శ్రీనివాస్ - బొల్లి రవి మార్కెట్ ధడ్వాయి, ఘనంగా సన్మానించారు.





**ఇల్లందు, మీడియా టుడే;–** రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఉండే విధంగా జీవోను తయారుచేసి సమగ్ర చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఆదివారం ఇల్లెందు పట్టణం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో బీ. సీతారాములు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మార్కెట్ దడువాయి బొల్లి రవి గత 30 సంవత్సరాలుగా హమాలీ పని చేస్తూ నేడు రిటైర్మెంట్ ప్రకటించారు కార్మికులు ఘనంగా సన్మానించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ సివిల్ సప్లైమిల్లులలో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్ (మేస్త్రీ), దినసరి కూలీలు, బట్టీ పైన పని చెసే మహిళా కూలీలు , వాచ్మెన్లకు కూడా చట్టబద్ద హక్కులు అమలు కావటం లేదు. రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నంగ్, డిస్టిలరీస్ ఌ బ్రేవరీస్, మార్కెట్లు లాంటి మిల్లులు, సంస్థల్లో, షాపుల్లో పనిచేసే కార్మికులకు చట్టాలన్నీ వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నది. ఫ్యాక్టరీస్ యాక్ట్ పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., గ్రాట్యూటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ లాంటి చట్టాలు వీరికి ఖచ్చితంగా అమలు చేయాలి. 10 మంది కార్మికులు పని చేసే సంస్థ ఈఎస్ఐ అమలు చేయాలి. 20 మంది దాటితే పి.ఎఫ్. వర్తిస్తాయి. లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లించాలి. మస్టర్ రోల్స్ పాటించాలి. కానీ ఇవేవి యజమానులు అమలు చేయడం లేదు. వీటిని అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోవడం లేదు. కార్మికులు సంఘటితంగా సంఘాలు స్థాపించుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకోగలు గుతున్నారు. కార్మికులకు చైతన్యం లేనిచోట యజమానులు ఇష్టారాజ్యమే కొనసాగుతున్నది. కావున నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో చాలీచాలని వేతనాలతో మిల్లు కార్మికులు, హమాలీ కార్మికులు కుటుంబాల బ్రతుకులు వెల్లదీస్తున్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వంపైడిమాండ్లు పరిశీలించి వాటి అమలుకు చర్యతీసుకోవాలని డిమాండ్ చేసారు కావున వివిధ రంగాలలో పని చెసే హమాలీ అండ్ మిల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కారిక్రమాన్ని విజయమంతం చేయాలనీ అన్నారు . టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రాంసింగ్, ఈ జనరల్ బాడీలో హమాలీ యూనియన్ నాయకులు మోటం సంపత్ వార శ్యామ్ సిహెచ్ ఉపేందర్ రాజశేఖర్ చంద్రమౌళి నాగేష్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్ మున్సిపల్ లో ప్రమాదకరమైన మ్యాన్‌హోల్స్ వల్ల ప్రయాణికుల భయాందోళనలు

**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 26 :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామంలో మూతలు లేని, పాడైన మ్యాన్‌హోల్స్ వల్ల ప్రజలు నిత్యం ప్రమాద కర పరిస్థితుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. రాత్రి సమయాల్లో మాన్యువోల్స్ కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. తెరిచి ఉన్న మాన్యువల్స్ వల్ల ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనా దారులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మ్యాన్ హోల్స్ బాగు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈదులనాగులాపల్లి , ఉస్మానగర్, తెల్లాపూర్, డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో





ప్రమాదకరంగా మ్యాన్ హోల్స్ ఉన్నాయి. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలోని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్ హోల్స్ ను వెంటనే బాగు చేయండి : బాలగౌని సాయి చరణ్ గౌడ్ తెల్లాపూర్ డివిజన్ టిఆర్ఎస్ తెల్లాపూర్ డివిజన్ లో మ్యాన్ హోల్స్ ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. డిప్యూటీ కమిషనర్ వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల ప్రాణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్ద అధికారులను హెచ్చరిసున్నా. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. ప్రమాదకరంగా ఉన్న మాన్యువల్స్ ను వెంటనే బాగు చేయాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరిసున్నాము.

# ఈషా గ్రామ ఉత్సవ క్రీడల్లో హ్యాట్రిక్ సాధించిన కమ్మరిపల్లి వాలీబాల్ టీం




**సూర్య ఇందూరు దినపత్రిక జూలై 26...** నిజామాబాద్ నగరంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ లో జూలై 25వ తేదీన ప్రారంభమైన ఇషా గ్రామోత్సవాలు ముగిశాయి. ఇందులో నిజామాబాద్ కామారెడ్డి ఆదిలాబాద్ గ్రామ ప్రాంతాల నుంచి వచ్చిన వాలీబాల్ క్రీడాకారులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఆటని కొనసాగించి క్రీడా స్ఫూర్తి అంటే ఏంటో చూపించారు.ఈ గ్రామోత్సవ క్రీడా కార్యక్రమములో కమ్మర్పల్లి టీం వరుసగా మూడోసారి మొదటి స్థానంలో నిలిచి,డివైఎస్ఓ పవన్ కుమార్ మరియు వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లేశం చేతుల మీదుగా 10,000/- రూపాయల క్యాష్ ప్రైస్ ని గెలుచుకుంది. గెలిచిన టీం సభ్యులకు హైదరాబాద్ వాలీబాల్ బ్లాక్ హాక్స్ వారు జెర్సీలను స్పాన్సర్ చేయడం జరిగింది. డివిజనల్ స్థాయి ఆటలు ఆగస్టు 9వ తేదీన కరీంనగర్ లో జరుగుతుంది. మరియు ఫైనల్స్ ఇషా కోయంబత్తూర్ ఆదియోగి ముందు 6వ్త్ర సెప్టెంబర్ 2026 రోజున జరుగుతాయి. అందులో గెలుపొందిన వారికి వారికి 5 లక్షల బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుంది.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**



రాయికల్ మండలం భూపతిపూర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోన్నారు. ఇందులో అధ్యక్షులుగా జక్కుల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా బొల్లె భూమానర్సు, కొమ్ము దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల నాగరాజు, కార్యదర్శిగా జక్కుల సాగర్, కోశాధికారిగా రొండ్ల రాజేశం, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, రాము, నర్సారెడ్డి, సుమలత, గంగాజల, ముత్యాలు, నర్సయ్య, జల, అంజయ్య, రాములును ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ అన్నదానం వరుణుడి ఆనందతాండవం

## ఉత్సవాలు విజయవంతమైన సూచికగా భారీ వర్షం

**మర్కూక్ జూలై 26(మీడియా టూ డే**



పాండురంగ ఆశ్రమంలో 95 వ ఆశాడి ఉత్సవాలు వేలాదిమంది భక్తులకు అన్నదానంతో పరిపూర్ణమయ్యాయి .పర్వతాన్ని తలపిస్తున్న పెద్ద రాసిలా పోసిన అన్నానికి విశేష అన్న పూజ నిర్వహించారు. పెద్ద పెద్ద పాత్రల్లో సాంబారుని సిద్ధం చేశారు. అన్నపూజ నిర్వహించిన అనంతరం సాద మంటపంలో భక్తులు క్రమశిక్షణతో క్యూలైన్లలో కూర్చోగా చాటలతో కార్యకర్తలు భక్తులకు సంతృప్తిగా వడ్డించి సాంబారును అందించారు. అంత పెద్ద మంటపములో ఐదు ఆరు పంక్తులు నిరంతరాయంగా కొనసాగాయి. ఆదివారం ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు చాలా దూరం నుంచి బారులు తీరారు. ఇలాంటి అవాంతరాలు లేకుండా 95 వ ఆషాడీ ఉత్సవాల విజయవంతంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు. వచ్చే నెలలో విశ్వనాథ గురుదేవుల శతజయంతి సంవత్సర ఉత్సవాలు ప్రారంభమైతాయని ఘనంగా ప్రకటించారు.ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకొని వరుణ దేవుడు కూడా ప్రసన్నమై ఎల్నినో పరిమితులు దాచుకొని కుంభవృష్టి కురిపిస్తున్నాడు. ఉత్సవాలు పరిపూర్ణమయ్యామనడానికి ఇదే సంకేతం అని పండితులు చెబుతున్నారు.

# మందమర్రి ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు రవి మృతి

**మందమర్రి, జులై 26,మీడియా టుడే.**



మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు చింతకింది రవి ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతితో ఫోటోగ్రఫీ రంగంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు రవికి భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన మరణవార్త తెలుసుకున్న మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, చింతకింది రవి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. అసోసియేషన్ పక్షాన రవికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మందమర్రి యూనియాన్ సభ్యుడు చింతకింది రవి పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర కార్యదర్శి సిపతి రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,చిన్న సుధాకర్. మంచిర్యాల జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్, నూనె సురేష్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు రాజబాబు తదితరులు ఉన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయానికి మరో 99.40 కోట్లు నిధులు మంజూరు

**నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు..**

**గత 2023-24 బడ్జెట్లో 50 కోట్లు,2024-25 బడ్జెట్లో 100 కోట్లు నిధులు విడుదల**

**హర్షం వ్యక్తం చేస్తున్న రాజన్న భక్తులు....**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 26**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే 2023 24 బడ్జెట్లో 50 కోట్లు, 2024-25 బడ్జెట్లో 100 కోట్లు విడుదలవగా శనివారం మరో 99.40 కోట్ల నిధులు విడుదల చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 150 కోట్లతో సుమారు 45 శాతం పనులు పూర్తికాగా మరో 99 కోట్లు నిధులు విడుదల కావడంతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరగనున్నాయి..కాగా విధులు మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, పొన్నశీ ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు..

# పాండురంగ ఆశ్రమ 95 వ ఆశాడి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య

**మర్కూక్ జూలై 26(మీడియా టూ డే**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భావనందాపూర్ గ్రామంలోని పాండురంగ ఆశ్రమం 95 వ ఆశాడి ఉత్సవాలలోమాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాండురంగ ఆశ్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు.ఆలయ నిర్వాహకులు వారికీ తీర్థప్రసాదాలు అందజేశారు



# కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

## నివాళులర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 26...**

కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని ఆదివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల అమరవీరుల స్తూపానికి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1999లో కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం అసమాన ధైర్యసహసాలను ప్రదర్శించి, శత్రువులను తరిమి కొట్టి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిందన్నారు. సుమారు 500 మంది సైనికులు తమ ప్రాణాలను అర్పించారని వారందరి త్యాగ ఫలితంతో స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నారు.వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.బీజేపీ ఎప్పటికీ దేశభద్రత సైనికుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యమిస్తుందన్నారు.దేశ ప్రధాని మోదీ నేతృత్వంలో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. అమర జవాన్ల త్యాగాన్ని స్మరించుకుంటూ దేశ సమైక్యతను సార్వభౌమత్యాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత,యువ మోర్చా అధ్యక్షులు వంశీ, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, ప్రసూన శ్రీనివాస్, మమత శివ,రాష్ట్ర కో కోశాధికారి విజయ్,సీనియర్ నాయకులు స్వామి యాదవ్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

# కొమరవెల్లి రైల్వే స్టేషన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రులు

**తెలంగాణకు కేంద్రం సహకరిస్తుందన్నబండి సంజయ్**

**సామాన్యుడికి చెరువులో రైలు కూత తగ్గనున్న ప్రయాణ భారం**

**సిద్దిపేట ప్రతినిధి జులై 26 మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కొమురవెల్లి మల్లన్న దేవస్థానానికి అతి సమీపంలో రైల్వే స్టేషన్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రులురాజకీయాలు ఎలక్షన్స్ వరకు మాత్రమే పరిమితం కావాలి వికసిద్భారత్ 2047 వరకు అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాల అన్నది ప్రధాని మోడీ లక్ష్యం అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కొమరవెల్లి మల్లన్న పాదాల చెంతకు రైలు రావడానికి సహకరించిన రైల్వే శాఖ మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దాదాపు 6 కోట్ల రూపాయలతో కొమురవెల్లి రైల్వే స్టేషన్ ను నిర్మించడం జరిగిందన్నారు . మరో 33 కోట్ల రూపాయల తో రైల్వే స్టేషన్ కి విద్యుదీకరణ చేయనున్నారని తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కుఅన్ని రకాలుగా సహకరిస్తుందని అన్నారు. రైలు రాకతో దేవస్థానానికి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. సికింద్రాబాద్ నుంచి 25 రూపాయలు చెల్లించి కొమరవెల్లి దేవస్థానానికి చేరుకోవచ్చని అన్నారు. ప్రయాణికులకు గతంలో రావాలంటే వేల రూపాయలు ఖర్చు అయ్యేవి అన్నారు. రైలు సౌకర్యంతో తక్కువ ఖర్చులో మల్లన్న దర్శనం చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణ ప్రముఖ దేవాలయాలలో మల్లన్న దేవాలయం చాలా పవిత్రమైనది అన్నారు. కోరిన కోరికలు తీర్చే మల్లన్న స్వామిగా ప్రసిద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్, డాక్టర్ కే లక్ష్మణ్ ,హర్యానా




గవర్నర్ దత్తాత్రేయ, స్థానిక ఎమ్మెల్యే అల్లా రాజేశ్వర్రెడ్డి, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,మెదక్ ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ , బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంఘం సత్తయ్యస్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెంలోఅట్టహాసంగా 18వ ఈశా గ్రామోత్సవం

**350 మంది క్రీడాకారులతో పోలీస్ గ్రౌండ్లో ఈశా గ్రామోత్సవం**

**యువతకు క్రీడలే సరైన మార్గం సీఐ వెంకటప్పయ్య**



**కొత్తగూడెం: జూలై 26 వినోద్ మీడియా టుడే**

భద్రాద్రి కొత్త గూడెంలోని పోలీస్ గ్రౌండ్‌లో 18వ ఈశా గ్రామోత్సవం క్రీడా వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 25న జరిగిన ఈ పోటీల్లో 350 మందికి పైగా క్రీడాకారులు పురుషుల వాలీబాల్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ములకపాడు సర్పంచ్ తులసమ్మ, దుమ్ముగూడెం మండలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సీఐ టి. వెంకటప్పయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈశా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. నేటి యువత మద్యం, మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని, యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.పురుషుల వాలీబాల్ విభాగంలో ఆసుపాక జట్టు ప్రథమ స్థానం సాధించగా, కొయ్యూరు ద్వితీయ, కేఎన్‌పురం తృతీయ, కాశీనగరం జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. విజేతలకు సీఐ టి. వెంకటప్పయ్య బహుమతులు అందజేశారు. పోటీలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈశా గ్రామోత్సవం విజయవంతానికి జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విశేష సహకారం అందించాయి. జిల్లా కలెక్టర్ బి. రాహుల్ ఐఏఎస్, ఎస్పీ బి. రోహిత్ రాజు ఐపీఎస్, సీఐ టి. వెంకటప్పయ్యతో పాటు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పీడీలు, పీఈటీలకు ఈశా గ్రామోత్సవం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం గ్రామీణ భారతదేశంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో కొనసాగుతోంది. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల 15 జిల్లాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. జూలై 18 నుంచి సెప్టెంబర్ 6 వరకు క్లస్టర్, డివిజనల్, ఫైనల్ అనే మూడు దశల్లో పోటీలు జరుగుతాయి. ప్రతి దశలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందజేస్తారు.ఈ ఏడాది ఫైనల్ పోటీలు సెప్టెంబర్ 6న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో ఆదియోగి సన్నిధిలో నిర్వహించనున్నారు. విజేతలకు పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ విభాగాల్లో ఒక్కోటి రూ.5 లక్షల నగదు బహుమతి సహా మొత్తంగా రూ.1 కోటికి పైగా నగదు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జాతీయ కార్మిక రత్న అవార్డు అందుకున్న కార్మిక నాయకులు గాదె నరేందర్ రెడ్డి

**-ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరు**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 26:**

యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు,కార్మిక నాయకులు,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె నరేందర్ రెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో నిర్వహించిన 19 వ జాతీయ వెస్టన్ ఇండియా కాన్ఫరెన్స్ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ కలిసి అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నందుకు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకు గాను వారిని గుర్తించి ఈ బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి జాతీయ అవార్డు అందజేశారు.అనంతరం వారిని మంత్రి లక్ష్మణ్,అధ్యక్షులు రాధా కృష్ణ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు గాదె నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను మరియు హక్కుల కోసం అహర్నిశలు కృషిచేసిన సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు మంత్రి లక్ష్మణ్ కి మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ భూపాల్, ఆరు రాష్ట్రాల బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు,వివిధ అధ్యక్షులు



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ దొంగలను పట్టుకున్న పోలీసులు



**మర్కుక్ జూలై 26 మీడియా టుడే**

మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సందర్భంగా ఇద్దరు నేరస్థులను పట్టుకొని, రెండు దొంగతనం కేసులను ఛేదించి మొత్తం 5 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను మరియు నేరానికి ఉపయోగించిన లిఅశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం (౧+19౦0378)లిను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు అయిన నిందితులు: తాటికొండ రమేష్ ఏ స్వామిడప్పు యాదగిరిఛేదించిన కేసులు:1) మార్కుక్ ౹ూా జతీ.చీశీ.87/2026, ఖ/ూ 303(2) దీచీూ మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోటార్ పంపుల దొంగతనం కేసులో నిందితులు 2 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను దొంగిలించినట్లు విచారణలో తేలింది. నిందితుల వద్ద నుండి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 58,000 రూపాయలు ఉంటుంది2) మార్కుక్ ౹ూా జతీ.చీశీ.88/2026, ఖ/ూ 303(2) దీచీూ దామరకుంట గ్రామ శివారులో 23/24-07-2026 రాత్రి ముగ్గురు రైతులకు చెందిన 3 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను, మొత్తం రూ.72,000/- విలువైన ఆస్తిని దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ కేసులో దొంగిలించిన మూడు ఎలక్ట్రిక్ మోటార్ ంపులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన ఆస్తి:5 ఎలక్ట్రిక్ మోటార్ పంపులుఅశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం (౧+19౦0378)రూ.2,000/- నగదుఒక ఆక్సో బ్లేడ్విచారణలో ప్రధాన నిందితుడు తాటికొండ రమేష్ అలియాస్ స్వామి పలు ఆస్తి నేరాలలో పాల్పడిన అలవాటైన నేరస్థుడిగా గుర్తించారు. నిందితులను రిమాండ్ కు తరలించనైనది.

# కిన్నెర పిచ్చమ్మ మృతి బాధాకరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



నడిగూడెం, జూలై 26(మీడియా టుడే)–: మండలంలోని వల్లా పురం గ్రామానికి చెందిన కిన్నెర పిచ్చమ్మ మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం మండలం మాజీ జెడ్పిటిసి, వల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య తల్లి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం వల్లాపురంలోని మృతురాల నివాసం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచులు కేశగాని సరిత లక్ష్మణ్, దున్నా శ్రీనివాస్, కంభంపాటి సరిత చైతన్య,పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్ కుమార్, బడేటి వెంకటేశ్వర్లు, పగడాల ప్రభాకర్ రెడ్డి, కళింగ రెడ్డి,పల్లా వెంకటరెడ్డి, యుగంధర్ రెడ్డి, కాసాని శివ, కిన్నెర సాయి బాబా, గోవిందు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీల అమలులో విఫలం గడల శ్రీనివాసరావు

### ప్రజా సమస్యలపై పోరాటమే జనసేన లక్ష్యం

### ఖమ్మం జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాల్లో జనసేన విజయం ఖాయం





**కొత్తగూడెం, జూలై 26 వినోద్ మీడియా టుడే**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర చేరికల కమిటీ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విమర్శించారు.ఆదివారం కొత్తగూడెంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 42 పేజీల మేనిఫెస్టోలో 400 హామీలు ఇచ్చి, వాటిలో 20 శాతం కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, యూరియా యాప్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా స్పందన లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా ప్రజా సమస్యలపై పోరాడకుండా కాంగ్రెస్‌కు బీ–టీమ్‌లా వ్యవహరిస్తోందని విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా నివారణకు అవసరమైన ఫాగింగ్, స్ప్రేయింగ్, దోమతెరల పంపిణీ వంటి చర్యలు సరిగా చేపట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే ఆరోగ్య అత్యవసర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు.పోడు భూముల సమస్యను పరిష్కరించకుండా ఆదివాసీలపై దాడులు జరగడం బాధాకరమని పేర్కొంటూ, అశ్వాపురం ప్రాంత ఘటనలను ఖండించారు. ఆదివాసీల జీవనాధారాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో పురోగతి కనిపించడం లేదని, కేటీపీఎస్ రెండో దశ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.తెలంగాణలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని, రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి ప్రజల మద్దతు పొందుతామని డాక్టర్ గడల శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేటలో ఆగస్టు 2న నిర్వహించనున్న జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర నాయకుడు రాము యాదవ్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మిరియాల రామకృష్ణ, జిల్లా నాయకులు సాదిక్, వీర మహిళ దివ్య, సౌజన్య, ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు, దమ్మపేట మండల అధ్యక్షుడు రహీం, జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఉషికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి 29 వరకు

# 12 రైతు వేదికల్లో విత్తన మేళ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 26**

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లోవిత్తనమేళా.కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు .తక్కువ నీరు –– ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు.రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు.లిమేళాలో అందుబాటులో ఉండే నాణ్యమైన విత్తనాలు”కంది, పెసర, మినుము, మొక్కజొన్న,కూరగాయల విత్తనాలులిలివిత్తన మేళాలు నిర్వహించే రైతు వేదికలు”భూపాలపల్లి – పెద్దాపూర్‌ఘన్‌పూర్ ఘన్‌పూర్‌రేగొండ – రేగొండకొత్తపల్లి గోరి – సుల్తాన్‌పూర్‌చిట్యాల – చిట్యాలమొగుళ్ళపల్లి – మొగుళ్ళపల్లిటేకుమట్ల – టేకుమట్లమల్హర్‌రావు – తాడిచర్లకాటారం – కాటారంమహదేవ్‌పూర్ – బొమ్మాపూర్‌మహముత్తారం – బోర్లగూడెంపలిమెల – గ్రామ పంచాయతీ కార్యాలయంవరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించదానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులందరూ తేదీలు గుర్తుంచుకుని సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# కేంద్రప్రభుత్వాన్ని కదిలించిన యువ కాక్రోచ్ .. సైన్యం!

### సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 26**

మే 16న పుట్టిన ఓ చిన్న అగ్గిరవ్వ.. ఏకంగా మోదీ మంత్రి పీఠాన్ని దహించి వేసింది..ఓ చిన్న సెటైరికల్ సోషల్ మీడియా క్యాంపెయిన్.. దేశ రాజకీయాల్లో సునామీలా మారుతుందని బహుశా అప్పట్లో ఎవరూ ఊహించి ఉండకపోవచ్చు. ఈ ఏడాది మే 15వ తేదీన ఓ ఆన్లైన్ పేజీగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ..ఓ మహోద్యమంగా అవతరించింది. జస్ట్.. రెండున్నర నెలల వ్యవధిలో అత్యంత శక్తిమంతమైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేబినెట్ ను కుదేల్ చేసింది. ఓ మంత్రి రాజీనామాకు కారణమైంది.అతి కొద్ది కాలంలోనే దేశవ్యాప్త విద్యార్థులు, యువజన ఉద్యమంగా రూపాంతరం చెందింది. నిరుద్యోగం, విద్యా వ్యవస్థలోని లోపాలపై విసిగిపోయిన యువతకు ఈ పార్టీ ఓ ఆశాకిరణంగా మెరిసింది. డిజిటల్ స్క్రీన్ల నుంచి దేశ రాజధాని వీధుల వరకు సాగిన ఈ పోరాట ప్రస్థానంలో క్లైమేట్ యాక్టివిస్ట్ సోనమ్ వాంగుక్ వంటి ప్రముఖులు జతకూడటంతో కాక్రోచ్ జనతా పార్టీ తీవ్రత ఒక్కసారిగా దేశమంతటా పెరిగింది.పరీక్షా పత్రాల లీకేజీలు, వ్యవస్థీకృత లోపాలపై యువత సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న మానసిక ఆందోళనలకు కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఈ ఉద్యమం ఒక నూతన ప్రజా గొంతుకగా నిలిచింది. నిద్రాణంగా ఉంటూ వచ్చిన యువశక్తిని తట్టిలేపింది. రాజ్యాంగ వ్యవస్థలను నిలదీసింది. వారి పోరాటానికి ఓ చుక్కానిలా మారింది. ఈ అసాధారణ పరిణామాల వెనుక ఒక బలమైన వివాదాస్పద నేపథ్యం దాగి ఉంది.మే 15వ తేదీన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఓ కేసు విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు దీనికి మూలకారణంగా నిలిచాయి. నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని తీవ్రమైన వ్యాఖ్యలు యువతలో తీవ్ర ఆవేదాన జ్వాలలను రేపాయి. తమను తక్కువ చేయడాన్ని నిరసిస్తూ మరుసటి రోజే అభిజీత్ డిప్కే కాక్రోచ్ జనతా పార్టీ అనే ఈ సెటైరికల్ ఆన్లైన్ పేజీని ప్రారంభించారు.ఇది.. దావానలంలా వ్యాపించింది. కేవలం నాలుగు రోజుల్లోనే అంటే.. మే 18 నుండి 21 మధ్యకాలంలో ఈ గ్రూప్ ఇన్స్టాగ్రామ్ వేదికగా ఊహించని ప్రజాదరణ పొందింది. దాదాపు 1.7 కోట్ల నుంచి 2.25 కోట్ల మంది నెటిజన్లు దీనికి మద్దతు ప్రకటించారు. ఆన్లైన్ ఫాలోయింగ??క పరిమితం కాకుండా.. సుమారు 40,000 పైగా నూతన సభ్యులు పార్టీలో అధికారికంగా డిజిటల్ రిజిస్ట్రేషన్ల ద్వారా చేరారంటే ఈ జెన్ జీకి ఉన్న సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చు.ఈ డిజిటల్ ప్రచార ఉధృతికి అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. నిబంధనల ఉల్లంఘన పేరుతో కాక్రోచ్ జనత పార్టీకి చెందిన అధికారిక ఎక్స్ అకౌంట్ ను నిలిపివేసింది కూడా. దీంతో అభిజీత్ డిప్కే మే 26వ తేదీన నేరుగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. భావప్రకటన స్వేచ్ఛ కోసం చట్టపరమైన పోరాటానికి కూడా తెరలేపారు.లి విద్యార్థుల హక్కులను కాల రాయాలని చూస్తూ వారి జీవితాలను దెబ్బ తీయాలని చూసే ఏ ప్రభుత్వాలైన కుప్పకూలక తప్పదు అంటూ నేటి గెలుపుతో యువత హెచ్చరిచారు!!అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించి సరైన పద్ధతిలో రాజ్యాన్ని నడపలేని ప్రభుత్వాలు కాక్రోచ్ లాంటిదెబ్బలకు బలైపోవాల్సిందే!!లి నేటి విద్యార్థులే రేపటి పౌరులు కావున ప్రభుత్వాలు యువతతో పెట్టుకుంటే కాలగర్భంలో కలవాల్సిందే!!లి విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్ తెలియజేస్తూ...అమెరికా నుంచి జూన్ 6న తిరిగొచ్చిన అభిజీత్ డిప్కే.. ఈ ఉద్యమాన్ని డిజిటల్ ప్రపంచం నుండి ప్రజా క్షేత్రం దిశగా నడిపించారు. విజయవంతంగా ఢిల్లీ రోడ్ల మీదికి తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా పరీక్షల పేపర్ లీకేజీ వివాదం చెలరేగుతున్న తరుణంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని చారిత్రాత్మక జంతర్ మంతర్ వద్ద తొలి భారీ ప్రత్యక్ష నిరసన ప్రదర్శనను నిర్వహించారు.ఈ క్షేత్రస్థాయి ఉద్యమం ఢిల్లీకే మాత్రమే పరిమితం కాలేదు. జూన్ రెండోవారం నాటికి పూణే, బెంగళూరు, హైదరాబాద్, జైపూర్, అమృత్సర్ వంటి నగరాలకు కూడా వేగంగా విస్తరించింది. జూన్ 20 నాటికి ఢిల్లీలో జరిగిన రెండో భారీ ప్రదర్శనతో ఈ నిరసనల తీవ్రత మరింత పెరిగింది. సౌరవ్, అశుతోష్, వామపక్ష విద్యార్థి సంఘాలు, వివిధ కీలక రైతు సంఘాలు కూడా ఈ ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించి కలిసి నడిచాయి. యువత సమస్యలు, నిరుద్యోగిత, విద్యా వ్యవస్థలోని అవకతవకలే ఎజెండాగా సాగిన ఈ ఉమ్మడి పోరాటం పాలకులకు సరికొత్త సవాలుగా మారింది. జూన్ 28న ఈ వివాదంలోకి లడఖ్??కు చెందిన పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్చుక్ అడుగుపెట్టడంతో ఈ నిరసనకు మరింత నైతిక బలం చేకూరింది. నిరుద్యోగ యువత డిమాండ్లకు మద్దతుగా ఆయన జంతర్ మంతర్ వేదికగా నిరవధిక నిరాహార దీక్షకు దిగారు.మే 15– సుప్రీంకోర్టు వివాదాస్పద వ్యాఖ్యలతో కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావానికి పునాది పడింది. మే 16– కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం. అభిజీత్ డిప్కే ఆధ్వర్యంలో ఆన్లైన్ పేజీ ప్రారంభమైంది.జూన్ 6– తొలి ప్రత్యక్ష నిరసనకు బీజం పడింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ తో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన ఆరంభం.జూన్ 28– కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతుగా సోనమ్ వాంగుక్ దీక్ష ప్రారంభించారు.జూలై 20– వర్షాకాల సమావేశాల తొలిరోజున పార్లమెంట్ మార్చ్ ను చేపట్టింది కాక్రోచ్ జనతా పార్టీ. వేలాదిమంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడంతో ఉద్యమం పతాక స్థాయికి చేరింద.జూలై 24– వాంగ్ చుక్ ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో డిప్కే స్వయంగా నిరాహార దీక్షకు కూర్చున్నారు.జూలై 25– కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు.కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావ చరిత్ర గమనిస్తే, ఆధునిక కాలంలో సోషల్ మీడియా ఏ విధంగా బలమైన ఉద్యమాలకు ఊతమిస్తుందో స్పష్టంగా అర్థమవుతుంది. ఆన్లైన్లో వ్యంగ్యాస్త్రాల ద్వారా ప్రారంభమైన ఆ పార్టీ ప్రయాణం చివరకు దేశంలోని అత్యున్నత రాజకీయ నిర్ణాయక వ్యవస్థలనే నిలదీసే స్థాయికి చేరుకుంది. ఉపాధి కల్పన, పరీక్షల నాణ్యత వంటి యువత సమస్యలపై త్వరితగతిన స్పందించవలసిన అవసరాన్ని ఇది గుర్తు చేసింది.యూత్ పవర్ నేషనల్ పవర్..విద్యార్థులతో పెట్టుకుంటే ఢిల్లీపీఠాలు కదలాల్సిందేవిద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్..విద్యార్థి లోకం గెలిచింది... యువత ఐక్యత గర్జించింది! కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం మన దేశ విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా వేసిన చారిత్రాత్మక విజయం!తమ భవిష్యత్తు పరిరక్షణ కోసం, విద్యావ్యవస్థలో న్యాయం కోసం నిలకడగా నిలబడి పోరాడిన ఈ దేశంలోని ప్రతి యువ కుడికి, యువతికి, నా విద్యార్థి సోదర–సోదరీమణులకు నా హృదయపూర్వక అభినందనలు! శభాష్ విద్యార్థి లోకమా! “ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి” అని మనం ఎత్తిన గళం నేడు పాలకుల మెడలు వంచింది. ఈ సుదీర్ఘ పోరాటంలో అండగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు వామపక్ష విద్యార్థి సంఘాలకు మరియు పత్రిక అండ్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా, విద్యార్థి సంఘ నాయకులకు శతకోటి వందనాలు!విద్యార్థి ఐక్యత వర్ధిల్లాలి!!



యువతఅగ్రహానికి ఎంతటి వారైనా తలొం చాల్సిందే! ప్రభుత్వాలను గాడిలో పెట్టాలంటే ఈ బొద్దింకలు దేశానికి అవసరమే!లి విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్జంతర్ మంతర్ లో జర్గుతున్న విధ్యార్థుల నిరసనలు చూస్తూ.. ఈ ఐదురోజులు ఎలా గడిచిందో వివరించలేను .అక్కడ ఏమి జర్గుతుందోన నేటెన్షన్.వేలాదిమంది పిల్లలు వీళ్ళు పిల్లలు కాదురయ్య పిడుగులు.మరీ ముఖ్యంగా ఆడిపిల్లలైతే మాత్రం ఆడ సింహాలే!వీళ్ళందరి ధైర్యం, తెగువ ఇప్పుడేకాదు ఎప్పటికీ ఈదేశానికి అవసరం.వాళ్ళ పోరాట నిరసనలు కళ్ళసం బరంగా ఉంది.దేశానికి కడుపు రగిలితే ఇలా ఉంటుందా ..అన్పించింది.ఏడుస్తూ ఒక అమ్మాయి ఈదేశాన్ని ఢిల్లీ జంతర్ మంతర్ కు రావాలని వేడుకున్నది ఆ తర్వాత వేడెక్కిన ఉధ్యమం దావనంలా దేశాన్ని అంటుకున్నట్లే ఏ రాష్ట్రంలో చూసిన ఇవే నిరసనలు.మరొక అమ్మాయి ముంబాయిలో ఏకంగా పోలీసు వ్యాన్ కు ఒక్కతే ఎదురునిలబడి ఒంటిచేత్తో ఆ వాహనాన్ని నిలిపేసింది.ఈ దృశ్యం దేశంలోని ప్రతీ యువతను పోరులో పౌరుషంలా నిలిపింది.ఇంకొక అమ్మాయి ఏ...చల్ ఏ చల్ నికల్ యహా సే అంటూ గోదీ మీడియాపై విరుసక పడిన తీరు అధ్భుతం.నా దేశ ఆడపిల్లలు ఇంత ధైర్యవంతులా అన్పించేలా ఉందా సీన్.ఒక తమ్ముడు పోలీసోళ్ళ టియర్ గ్యాస్ సెల్ ప్రయోగిస్తే వాడు దానిని అందుకొని పోలీసులవైపే విసిరేస్తడు ఇంకొకపిలగాడు ఏకంగా అదే టియర్ గ్యాస్ సెల్ పట్టుకొని ఉరుకోఉర్కు.పాట్నాలో అయితే పోలీసుల బారికెడ్లను స్కెటింగ్ లా ఆటాడుకుంటరు అచ్చం చిన్నపుడు సైకిల్ టైర్లతో ఆడుకున్నట్లుగా.ఇగ జంతర్ మంతర్ చిత్రాలు అంతింతగాదు నిద్రలేకుండా తెల్లవార్లు ఈదేశానికి కాపలా కాసినట్లే ఉన్నరు అక్కడ యువతమొత్తం.పంజాబీ రైతులు మరియు ఆ రాష్ట్ర సోదరుల రాకతో జంతర్ మంతర్ రూపురేకలే మారిపోయినయ్.అభిజిత్ దీప్కే ,సోనమ్ వాంగ్ చుక్ ,రాహుల్ గాంధీ వంటి వాళ్ళ పోరాటం అమోగం.ఆకాశ పక్షులకు ప్రకృతి ఆహరం అందిం చినట్లుగానే ఆకలితో ఉన్నటువంటి లక్షలాదిమంది పిల్లలకు ఆకలి తీర్చిన ఈదేశ ఆపద్బాంధవులెవరో గానీ అసలు ఈ యుద్ధానికి ఇంధనం సమకూర్చింది మాత్రం వీళ్ళే.ఈదేశంలో న్యాయం కోసం రోడ్డెక్కితే ఆదుకునేం దుకు కోట్లాదిమంది ఉన్నారనే భరోసా కల్గించిర్రు ఆ దాతలు!జెన్ జడ్ పిల్లలు ఆవేశంలోనే కాదు ఆలోచనల్లో కూడ మనకంటే చాలా ముందున్నరు.వాళ్ళు ఈ దేశాన్ని చాలా ప్రేమిస్తున్నరు అందుకే వాళ్ళను లాఠీలతో చితకబాదిన పోలీసులకు కూడ ఆహరం పంచిపెట్టిర్రు. కొట్టి కొట్టి అలసిపోయిన పోలీసులకు దాహం తీర్చిర్రు.అసలు తేనే తెట్టె ఈగలకైనా ఉందో లేదో ఈ యూనిటి ఈ జెన్ జెడ్ పిల్లలకు ఉన్నట్లుఅన్పించింది .ఇంతకు ముందు ఏమోగానీ ఇప్పుడైతే మనదేశానికి రక్షణగా సిజేపి ఉందనే నమ్మకం అపారంగా కల్గింది నాకు. మనందరి ఆయుధం రాజ్యాంగమైతేమన నినాధం జైభీమ్ ఇంక్విలాబ్ అనేది యావత్ ప్రపంచానికి తెలి యజేసిన ఘణత కచ్చితంగా ఈదేశ జెన్ జెడ్ వాళ్ళదే!!జెన్ జెడ్ జిందాబాద్ సిజేపి జిందాబాద్! ధర్మేంద్ర ప్రధాన్ చేతగాని తనానికి మేము ఈనీట్ లీక్ బాధ్యులమే... అని యువ కాక్రోచుల దెబ్బకు రాజీనామా చేయక తప్పలేదు.. నేటి యువ కాక్రోచ్ పోరాటం రేపటి తరానికి స్ఫూర్తిదాయకం!!

# ప్రధానోపాధ్యాయుడు డి.కే జగదీశ్వర్ సేవలు మరువలేనివి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 26 :**

ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఆర్మూర్ వాస్తవ్యులు డీకే జగదీశ్వర్ దొన్కల్ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఆత్మీయ బంధుమిత్రులు శ్రేయోభిలాషులందరికీ అందుబాటులో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ఆర్మూర్ క్షత్రియ కల్యాణ మండపంలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో అశోక్ కుమార్, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యదర్శి కిషన్, క్షత్రియ సమాజ్ అధ్యక్షులు గటడి ఆనంద్, పట్టు సహకార సంఘం అధ్యక్షులు గంగామోహన్ చక్రు, శ్రీనివాస్ ఖాందేశ్, పడాల్ గణేష్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, ఆర్మూర్, కమ్మర్ పల్లి ఎంఈవోలు రాజగంగారాం ఆంధ్రయ్య, పి ఆర్ టి యు నాయకులు గోపాల్, గంగాధర్, రాములు తదితరులు పాల్గొని 31 వసంతాలుకు వివిధ పాఠశాలల్లో విద్యా రంగంలో ఎనలేని సేవలందించిన డీకే జగదీశ్వర్ సేవలను అభినందించి, శాలువలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ డి.కే జగదీశ్వర్ హెచ్ పి 2 ఎస్ జి టి గా కన్వర్షన్ అయి ఎస్ ఏ మ్యాచ్ నుండి ఎస్ ఏ ఫిజికల్ సైన్స్ గా కన్వర్షన్ అయి జిహెచ్ఎం గా ప్రమోషన్ పొందారని 31 వసంతాలుగా విద్యా రంగంలో ఎనలేని సేవలు అందించారని ఎందరో అధికారుల మెప్పుపొంది విద్యార్థులను జాతి గర్వించే ఉత్తములుగా ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత గల జగదీశ్వర్ వారి సతీమణి గంగామణి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అనునిత్యం ఆనందంగా గడవాలని ఆకాంక్షిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ డీ.కే జగదీశ్వర్ మొదటి నుండి పి ఆర్ టి యు సంఘ సేవకుడని వివిద హోదాలను ఉపాధ్యాయులకు ఎనలేని సేవలందించారని సమయపాలన, అంకితభావం గల ఇలాంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందుతున్నారంటే విద్యా రంగంలో లోటు ఏర్పడుతుందని, డీ.కే జగదీశ్వర్ పి ఆర్ టి యు సంఘంలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేసి వివిధ హోదాలను పనిచేశారని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో చాలా కృషి చేశారని, ఈ దంపతుల శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుతూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.సన్మాన గ్రహీత డీ కే జగదీశ్వర్ మాట్లాడుతూ ముందుగా తల్లిదండ్రులకు గురువులకు నమస్కరించి ఎక్కడ పని చేసినా విద్యార్థులలో నిబిడీకృతమైన అంతర్గత శక్తులు వెలికి తీసి రేపటి సమాజానికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దానని పనిచేసిన ప్రతిచోట గ్రామస్తులు, తల్లిదండ్రులు, సహోపాధ్యాయులు సహకారం అందించే వారిని అందరితో సక్యతగా మెదిలి ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్నానని నా ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన నన్ను ఆశీర్వదించి శుభాశీస్సులు శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మీయ బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా కోకిల నాగరాజు,జింధం నరహరి వ్యవహరించారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

## తిమ్మాపురం సీనియర్ సిటిజన్ టాస్క్ కమిటీ



**మీడియా టుడే, జూలై26/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కోసన లక్ష్మమ్మ సమక్షంలో, సీనియర్ సిటిజన్ టాస్క్ కమిటీ మండల అధ్యక్షులు లోడి శంకర్ గౌడ్ మరియు సిటిజన్ కార్యదర్శి కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సీనియర్ సిటిజన్ కమిటీని విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ: అధ్యక్షులుగా తొల్పునూరి అంజయ్య గౌడ్;ఉపాధ్యక్షులుగా బొంత ఎల్లయ్య;ప్రధాన కార్యదర్శిగా దిగోజు నరసింహాచారి; సంయుక్త కార్యదర్శిగా నాగం మల్లారెడ్డి;ఖజానాదారుగా తొల్పునూరి అంజయ్య;సలహాదారుగా నాగం రామరెడ్డిలు నియామకం అయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, గ్రామంలోని సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం సమిష్టిగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాము.

## బోనాలు...వన భోజన మహోత్సవ కార్యక్రమాలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**
రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు, వన భోజన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం నెత్తిపై పెట్టుకుని ఉప్పు చప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కుల బాంధవులందరు వీరాపూర్ రోడ్డులో, శుక్రవారం దేవుని మర్రి వద్ద వన భోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అష్టమ వాడ పెద్దలు, పోపా సంఘం సభ్యులు, మహిళ సంఘం సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## భద్రత పాటిస్తున్న మోటార్ వెకిల్ వాహనదారులకు పూలతో అభినందనలు

## ఎస్ఐ . సిరిసిల్ల అశోక్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 26**



రోడ్డు భద్రత భాగంగా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో వాహన తనిఖీలలో భాగంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వారికి పుష్పాలను అందించి అభినందించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి వాహనలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు రమణారెడ్డి,కొమురయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్గా ఏపూరి రాజు మాదిగ



**కోదాడ, జూలై 26 (మీడియా టుడే)-:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా కోదాడ పట్టణానికి చెందిన ఏపూరి రాజు మాదిగ జిల్లా కన్వీనర్గా నియమితులయ్యారు. ఈ బాధ్యతలు అప్పగించడంపై ఆయన మందకృష్ణ మాదిగ తో పాటు వివిధ సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

## ఎస్ఐ. సిరిసిల్ల అశోక్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 26**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి ఫిర్యాదురాలు అనంతగిరి గ్రామం సుదగోని పద్మ కు అప్పగించడం జరిగింది. ఫిర్యాదురాలు గత సెల్ ఫోన్ ని 20 రోజుల కిందట పోగొట్టుకోవటం జరిగింది. దానిని సి ఇ ఐ ఆర్ (CEIR ) పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి పట్టుకొని ఆదివారం రోజు పోలీసు స్టేషన్లో అప్పజెప్పడం జరిగిందని . ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు

# భైంసాలో ప్రత్యేక వాహన తనిఖీలు

### 20 ట్రాఫిక్ కేసులు నమోదు



**భైంసా జూలై 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఆదేశాల మేరకు భైంసా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సాయి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ తనిఖీల సందర్భంగా మైనర్లు వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలు, మోడిఫైడ్ సైలెన్సర్లతో శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న బైక్లు, మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లు, అలాగే ఇతర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేశారు.ఈ ప్రత్యేక డ్రైవ్లో మైనర్ డ్రైవింగ్కు సంబంధించిన 2 కేసులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై 5 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్కు సంబంధించిన 2 కేసులు నమోదు చేయగా, మొత్తం 20 ట్రాఫిక్ కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై ?7,500 జరిమానా విధించారు.అదేవిధంగా నాన్-కాంటాక్ట్ అమలు కార్యక్రమంలో 15 కేసులు నమోదు చేసి ?2,725 జరిమానా విధించినట్లు అధికారులు వెల్లడించారు.ఇక పెండింగ్ ట్రాఫిక్ చలానాల వసూళ్ల కోసం చేపట్టిన రియలైజేషన్ డ్రైవ్లో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 96 పెండింగ్ కేసులు పరిష్కరించగా, మొత్తం ?29,220 జరిమానా వసూలైనట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా భైంసా టౌన్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, ప్రతి వాహనానికి చట్టబద్ధమైన నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని, మోడిఫైడ్ సైలెన్సర్లను ఉపయోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని భైంసా టౌన్ పోలీసులు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షితమైన రహదారి వాతావరణాన్ని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ. విద్యాసాగర్ను

## మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కొమరం లక్ష్మణరావు

### - పాత అనుబంధాలను గుర్తుచేసుకుంటూ ఘన సత్కారం.

**మణుగూరు, జులై 25(మీడియా టుడే):**
కోమాకుల సీతారాములు రచించిన 'హాస్టల్ కథలు' పుస్తకావిష్కరణ, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంయుక్త ఆంధ్రప్రదేశ్ విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ. విద్యాసాగర్ను మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) డాక్టర్ (గౌరవ) కొమరం లక్ష్మణరావు ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొమరం లక్ష్మణరావు మాట్లాడుతూ, 1987--88 సంవత్సరాల్లో డాక్టర్ ఎ. విద్యాసాగర్తో కలిసి పనిచేసిన రోజులను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. విద్యాసాగర్ పాల్వంచ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీఓ)గా విధులు నిర్వహించిన సమయంలో ఆయన ఆధ్వర్యంలో పనిచేసిన అనుభవాలు తన జీవితంలో మరపురానివని పేర్కొన్నారు.ఆయన పరిపాలనా దక్షత, ఆదివాసీ సంక్షేమం పట్ల చూపిన అంకితభావం, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రదర్శించిన నిబద్ధత నేటి అధికారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం డాక్టర్ ఎ. విద్యాసాగర్కు శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభివాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ విశ్రాంత అధికారి గురవయ్య, విశ్రాంత ఉద్యోగి భూషయ్య, తుడుందెబ్బ నాయకులు వర్సా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచుల ఫోరానికి నూతన సారథి గోపాలకృష్ణ

### ఉపసర్పంచుల సంక్షేమానికి ఐక్యంగా పనిచేద్దాం



**నవాబుపేట మీడియా టుడే, జూలై 26:**
నవాబుపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కుమ్మరిగూడ గ్రామ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని ఉపసర్పంచులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా గంగ్యాడ గ్రామానికి చెందిన భానూరి హరీశ్వర్ రెడ్డి, ఎల్లకొండ గ్రామానికి చెందిన పెంటని రామచందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పులుమామిడి గ్రామానికి చెందిన బి. నాగిరెడ్డి, మినేపల్లి కలాన్ గ్రామానికి చెందిన అంజయ్య యాదవ్ నియమితులయ్యారు.ప్రధాన కార్యదర్శులుగా మూలమాడ గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్ యాదవ్, కడిచర్ల గ్రామానికి చెందిన ప్రభావతి, చించల్పేట్ గ్రామానికి చెందిన బాలరాజ్, గుల్లగూడ గ్రామానికి చెందిన బావగోని మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా వట్టిమినేపల్లి గ్రామానికి చెందిన ఎన్. సురేందర్ రెడ్డి, యావపూర్ గ్రామానికి చెందిన ఎన్. శివనీల, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టి. మల్లేష్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ముబారక్పూర్ గ్రామానికి చెందిన వి. పార్వతమ్మ రాములు, యావపూర్ గ్రామానికి చెందిన ఎం. లక్ష్మి, చిట్టిగిద్ద గ్రామానికి చెందిన అనసూయ, గేటువనంపల్లి గ్రామానికి చెందిన బాలరాజ్, మమ్మదాన్పల్లి గ్రామానికి చెందిన అనంతయ్య నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సభలో పాల్గొన్న నాయకులు అభినందించారు. మండలంలోని ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పనిచేసి ఉపసర్పంచుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి, నవాబుపేట మండల సర్పంచుల అధ్యక్షులు కొండలు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, వట్టిమినేపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, అనంత రాములు, సర్పంచులు దాన నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, నాయకులు పాండురంగారెడ్డి, యాదగిరి, ప్రసాద్, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు నింపకపోతే వారం రోజుల్లో నిరాహార దీక్ష

**కోదాడ జూలై 26(మీడియా టుడే రిపోర్టర్)**
నాగార్జుననాగర్ ఎడమ కాలువ ద్వారా కోదాడ నియోజకవర్గంలోని చెరువులను వెంటనే నింపాలని, లేకుంటే వారం రోజుల్లో నిరాహార దీక్షకు కోదాడ దిగుతానని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం మండలం గణపవరం స్టేజి వద్ద రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా రావాల్సిన సాగునీటిని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతులకు అందించకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కోదాడ ప్రాంతంలోని చెరువులు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి సాగర్ ఎడమ కాలువ ద్వారా చెరువులను నింపాలని కోరారు. లేనిపక్షంలో రైతుల హక్కుల కోసం వారం రోజుల్లో నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని ఎత్తిపోసి ఆయకట్టు రైతులకు అందిస్తే వ్యవసాయానికి మేలు జరుగుతుందని సూచించిన బొల్లం మల్లయ్య యాదవ్,రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు .సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకుడు పొట్ట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు కోదాడ-మేళ్లచెరువు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. చెరువులకు వెంటనే నీరు విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ధర్నాతో కొంతసేపు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పోలీసులు అక్కడ మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు. రైతుల డిమాండ్లపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది కోదాడ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాహార దీక్ష హెచ్చరిక రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, గణపవరం మాజీ సర్పంచ్ పొట్ట కిరణ్ కుమార్, తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, రామలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వరదారావు, బ్రహ్మం, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.



## కన్నెపల్లి మోటార్లు స్టార్ట్ చేయండి

### పాలమూరు ఎత్తిపోతల మోటార్లు మొదలు పెట్టండి -రాజకీయాలు మాని రైతాంగానికి సాగునీరు ఇవ్వండి

### సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు తాబేదారుగా మారాడు - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 26**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సమైక్యవాది. ఆయనకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవుసాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ ప్రజల ఆకలి, ఆకాంక్షల మీద సోయి లేదుకాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల నుండి మోటార్లు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలిఎత్తిపోతల పథకాల కింద ఉన్న అన్ని చెరువులు, కుంటలు నింపాలిఎల్ నినో నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పై నుండి వస్తున్న వరద ప్రవాహం ఒడిసిపట్టాలిఈ సర్కారుకు ఆ సోయి ఉందన్న దాఖలాలు కనిపించడం లేదు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతాంగం కన్నెర్ర చేస్తుందికుంటి సాకులతో రైతుల పొలాలు ఎండబెట్టొద్దురాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాల మోటార్లు ఆన్ చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



# శాకాహారమే ఆరోగ్యానికి రక్ష




**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**
రాయికల్ పట్టణంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం శాకాహార అవగాహన ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం నుంచి అంగడి బజార్ వరకు ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మూగజీవాలను హింసించవద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శాకాహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కన్వీనర్ లక్ష్మారెడ్డి, రమేష్ బాబు, లత, మమత, భూపతి రాజు, సునీత, లక్కీ, తిరుపతి, లక్ష్మణ్, మచ్చ శ్రీధర్, గంప ఆనందం, చౌడారపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్ తదితరులు పాల్గొన్నారు.


## ఫోటో మరియు విడియో గ్రాఫర్స్ సంఘం ఇటీవల మరణించిన మహేష్ కుటుంబ సభ్యులకు 410,000 అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జులై 26: రామన్నపేట,ప్రతినిధి**
ఆది వారం రోజు యాదాద్రి భువనగిరి ఫోటోడవీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం భూదాన్ పోచంపల్లిలో ప్రారంభోత్సవ కార్యక్రం సందర్బంగా యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంకు చెందిన నకిరేకంటే మహేష్ ఇటీవలే మృతి చెందగా వారు 10 రూపాయల భరోసా మరియు 100 రూపాయల భరోసాలో ఉన్నందున వారి కుటుంబానికి రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మరియూ రాష్ట్ర కమిటీ వారి చేతుల మీద వారి కుటుంభ సబ్యులకు 4,10,000 నాలుగు లక్షల పదివేల రూపాయలను అంద జేశారు.

## శాకాంబరి అవతారంలో అమ్మవారు ఘనంగా గంగాధర క్షేత్రంలో ఆషాడమాస వేడుకలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 26**



మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తులు ఆలయంలోకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో, వివిధ రకాల పండ్లతో, అమ్మవారి అలంకరణ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు, మూగు నాగరాజు శర్మ, నరసయ్య పంతులు, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకున్న కొప్పుల వెంకటరెడ్డి

**-యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సర్పంచ్**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 26:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డికిబహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగం పల్లిలో నిర్వహించిన 19 వ జాతీయ వెస్ట్రన్ ఇండియా కాన్ఫరెన్స్ సదస్సు నిర్వహించారు. బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి జాతీయ అవార్డు అందజేశారు.

## మెదక్ టౌన్ పోలీసుల దాడి పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

**మెదక్, మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 26:**
మెదక్ టౌన్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం దయారా కాలనీ కల్లు కాంపౌండ్ సమీపంలోని ఖాళీ స్థలంలో దాడి నిర్వహించి, పేకాట (మూడు ముక్కలాట) ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పేకాట ఆడుతున్న లివెల్లబోయిన రమేష్ (36), అన్నరాసి దుర్గేష్ (27), కందెల శైలూ (42), కందెల కిషన్ (31)లిలను అరెస్టు చేశారు.నిందితుల వద్ద నుంచి లిలిరూ.4,878 నగదు, 52 పేకాట ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్లు ను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు పేకాట ఆడుతున్నట్లు ఒప్పుకున్నారని, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రజలకు పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మెదక్ పట్టణ సీఐ మహేష్ తెలిపారు.

# జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జులై 26:**
రామన్నపేట ప్రతినిధి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాముురామన్నపేట,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు.రామన్నపేటలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం అధ్యక్షతన జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ,కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ,శాశ్వత ఉద్యోగాల స్థానంలో తాత్కాలిక నియామకాలను ప్రోత్సహించడం వల్ల కార్మికుల ఉపాధి భద్రత దెబ్బతింటోందని అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, కనీస వేతనాల అమలు, పోస్టల్ ఇన్సూరెన్స్ ప్రతి గ్రామపంచాయతీలో అమలు చేయాలి ఆన్లైన్ లో లేని కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలి ఉద్యోగ భద్రతసామాజిక భద్రతా పథకాల అమలు వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.కార్మికులు, ఉద్యోగులు ,ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, అప్పం సురేందర్,కాడ యాదమ్మ,బొడ్డు సాలయ్య, మంటి అంజయ్య,నల్ల సుగుణమ్మ,బంటు ఇస్తారమ్,ఉప్పునూతల నరసింహ,కందాల నర్సమ్మ, ఇస్తారు రాములు నాగరాజు,పూలమ్మ, అలివేల,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారీ అల్లం పేస్ట్ తయారీ కేంద్రం పై దాడి

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, జులై 26:రామన్నపేట,ప్రతినిది**
అక్రమంగా తయారు చేస్తున్న యూనిట్‌పై కేసు నమోదు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వారి ఆదేశాల మేరకు,చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో,రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.రవి రామన్నపేట ఎస్సై జి. సతీష్ మరియు పోలీసు సిబ్బంది రామన్నపేట సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా,అందులో ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో అల్లం పేస్ట్ డబ్బాలను తరలిస్తున్నట్లు గుర్తించారు.వాహన డ్రైవర్‌ను విచారించగా,ఈ అల్లం పేస్ట్ కీసర ప్రాంతంలోని ఒక తయారీ యూనిట్‌లో తయారు చేసినట్లు తెలిపాడు.దీనిపై వెంటనే పోలీసులు కీసరలోని సంబంధిత తయారీ కేంద్రానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో,కల్తీ అల్లం పేస్ట్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం సంబంధిత ప్రాంగణంలో సోదాలు నిర్వహించి,కల్తీ తయారీకి సంబంధించిన ముడి పదార్థాలు,యంత్రాలు, తయారైన ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి,దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ ఆహార పదార్థాల తయారీ,నిల్వ, రవాణాపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని హెచ్చరించారు.ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందిస్తూ,జిల్లా పోలీసు యంత్రాంగం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులను ప్రశంసించారు.

# వర్షాభావానికి ప్రత్యామ్నాయ పంటలే పరిష్కారం

### - జూలై 27 నుంచి జిల్లాలో విత్తన మేళాలు - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 26**
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు జిల్లాలోని రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడమే విత్తన మేళాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు.మేళాల్లో కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ విత్తన మేళాలు అల్లాదుర్గ్, రేగోడు, శంకరంపేట (ఎ), టేక్మాల్, కౌడిపల్లి, చిల్పిచేడ్, కుల్చారం, వెల్దుర్తి, మాసాయిపేట, నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్, తూప్రాన్, మెదక్, హవేలీఘన్పూర్, పాపన్నపేట్, శంకరంపేట (ఆర్), చేగుంట, నర్సింగ్, నిజాంపేట, రామయంపేట మండల క్లస్టర్లలో నిర్వహించనున్నారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు తగిన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు.



కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విత్తన మేళాలకు హాజరు కావాలని, కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు.

# వంతెన మంజూరు అయినట్లు ఎమ్మెల్యేకు తెలువదా....

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**
రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన మంజూరు అయినట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు తెలువదా అని మాజీ మంత్రి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రాయికల్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే జగన్నాథ్ పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్యలో బ్రిడ్జి మంజూరు చేశారని... ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బ్రిడ్జి కొరకు16.20 కోట్లతో కేంద్ర గిరిజన శాఖ ప్రతిపాదనలో ఉన్నది మంజూరు కొరకు చర్యలు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం ఏంటో అర్థం కావడం లేదని అన్నారు. వంతెనలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యేకు మంత్రికి తెలవదా అని మంజూరు ఉత్తర్వుల కాపీని వాట్సాప్ ద్వారా పంపారు. అభివృద్ధిని కోరుకునే ఎమ్మెల్యే రాయికల్ మూడు బొమ్మల నుండి కుమ్మరిపల్లి.... రామజిపేట్ వీరాపూర్, ఇటిక్యాల్ ప్రభుత్వ కళాశాల టెండర్లు పూర్తయిన పనులు చేపట్టకపోవడం, రాయికల్ పట్టణంలోని రామాజీపేట, మైతాపూర్ రెండు వంతెనకు అప్రోచ్ రోడ్డు వేయడం లేదు ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక అధికారుల నిర్లక్ష్యమా మండిపడ్డారు. గత ఆరు మసాలా క్రితమే ఎల్ నీనో ప్రభావం ఉందని వర్షాలు సకాలంలో కురువక రైతులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిసిన ఆరుతాడి పంటల పైన రైతులకు అవగాహన కల్పించలేకపోయారని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడాలన్నారు. 24 గంటల విద్యుత్తు అందించలేక బావుల్లో నీళ్లు లేక వరి నాట్లు వేసే సమయంలో వరి వేయొద్దు ఆరుతడి పంటల వైపు వెళ్లాలంటే రైతులకు పంట కాలం సరిపోదు అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంతో తెచ్చిన కరువు అంటే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కోపం వచ్చిందని తాను అన్నదాంట్లో తప్పేముందని అన్నారు. నీట్ పరీక్షలను రాష్ట్రాలకే అప్పగించాలని పరీక్షలను కేంద్రం చేయడం ద్వారా నీట్ లీకేజీతో దేశవ్యాప్తంగా విద్యార్థులు నష్టపోయారన్నారు. దీనికి కేంద్ర మంత్రితో పాటు ప్రధాని మోది కూడ బాధ్యుడేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, గోపి రాజరెడ్డి, మ్యాకల రమేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, హరీష్ రావు, గంగారెడ్డి, సంతోష్, రమేష్, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువకుల మధ్య ఘర్షణ.... గాయాలు

**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**
రాయికల్ పట్టణంలోని అమృత బార్‌లో ఆదివారం యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం మద్యం సేవిస్తున్న సమయంలో చిన్నపాటి వాగ్వాదం ప్రారంభమై, అనంతరం ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో ఎగ్యారపు హరీష్ బీర్ బాటిల్‌తో దాడి చేయగా వేముల సామ్రాట్, జిల్లాల రాజశేఖర్ గాయపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఎస్సై సుధీర్ రావు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# అమర వీరులకు నివాళులు

**రాయికల్-మీడియా టుడే-జూలై 26:**
రాయికల్ పట్టణంలోని భరతమాత విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర సైనికులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళు లు అర్పించారు. అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసం ప్రసాద్, చాటర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి, ఆడెపు రాంప్రసాద్, బొడగం అంజిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103